VISABAANDHRA Phone 6376

ఉదయం

Regd. No. H. 203

విశాలాంధ్ర

నం 2633

"విశాలాంధ్ర" చందా వివరాలు

దిన పత్రిక 12 పైసలు. ఆదివారం సంచిక 15 పైసలు

	బంటు ద్వారా		ఒక్క ద్వారా
నెలకు	రు. 3.75	...	రు 4.25
3 నెలలకు	రు. 11.25	...	రు 12.75
6 నెలలకు	రు 22.00	...	రు. 25.50
సంవత్సరానికి	రు. 44.00	...	రు 51.00

సంపుటి 17. సంచిక 153 | విజయవాడ 13—9—1967 బుధవారం | 6 పేజీలు 12 పై.

షిప్‌యార్డ్ కార్మిక కోర్కెలను బలపరుస్తూ విశాఖలో ప్రదర్శన

విశాఖపట్నం, సెప్టెంబరు 11

గత 20 సంవత్సరాలుగా అపరిష్కృతంగా వున్న షిప్‌యార్డ్ కార్మిక సమస్యలను పరిష్కరించవలసిందిగా డిమాండు చేస్తూ, పట్టణంలోని వివిధ కార్మికసంఘాల ఆధ్వర్యాన నేడు ప్రదర్శనలు జరిగాయి.

నేటి ఉదయం 2 వేల మంది వైద్య, ఆరోగ్యశాఖల ఉద్యోగులు ఈ సందర్భంగా ప్రదర్శన చేశారు.

దేవరకొండలో 3 వేలతో రైతు, వ్యవసాయ కార్మిక ప్రదర్శన

భూమిశిస్తు పెంపుదలకు ఖండన. బంజరు భూములకు పట్టాలు యివ్వాలని డిమాండ్

ప్రజానీకం ఐక్యంగా ఈ బిల్లును ప్రతిఘటించాలని నాయకుల ఉద్బోధ

(విశాలాంధ్ర విలేకరి)

దేవరకొండ, సెప్టెంబరు 11

భూమిశిస్తు హెచ్చింపుపట్ల రైతాంగం సముఖతను ప్రదర్శిస్తున్న దంటూ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి చేసిన ప్రకటనను సవాలు చేస్తున్నారా అన్నట్లునేడు దేవరకొండలోవివిధ గ్రామాలకు చెందిన 3000 మందికి పైగారైతులు, వ్యవసాయ కూలీలు, పేదప్రజలు భూమిశిస్తు హెచ్చింపును నిరసిస్తూ, పెద్ద ప్రదర్శన చేశారు.

ప్రదేశ్ కిసాన్‌సభ పిలుపునందుకొని నల్గొండజిల్లా దేవరకొండ తాలూకాలోని వివిధ గ్రామాలకు చెందిన 3 వేల మందికి పైగా ప్రజలు 30-40 మైళ్ళు నడిచివచ్చి దేవరకొండలో జరిగిన ప్రజా ప్రదర్శనలో పాల్గొన్నారు.

ప్రదర్శనలు ఉదయం 10 గంటలకే దేవరకొండకు చేరుకున్నాయి.

ఈరేగింపు సాయంత్రం 3 గంటలకు తాలూకా కిసాన్‌సభ కార్యాలయం నుండి బయలుదేరింది.

జిల్లా కమ్యూనిస్టువర్గ కార్యదర్శి శ్రీ అయిత రామచంద్రారెడ్డి, తాలూకా కిసాన్ సభ అధ్యక్షులు శ్రీ పి. చిట్టన్న, తాలూకా వ్యవసాయ కూలీసంఘ నాయకులు శ్రీ పి. పెద్దయ్య ఊరేగింపును నాయకత్వం వహించారు.

ప్రదర్శనలు నాలు వరుసలుగా బారులు తీరి, బంజరు భూములను పేద రైతాంగానికి పంచిపెట్టి వివ్వాలని, భూమిశిస్తు హెచ్చివరాదని, దేవరకొండ తాలూకాను కరువు ప్రాంతంగా ప్రకటించాలని, ఆంధ్ర, తెలంగాణా ప్రాంతాలలో ఒకేరీతి పద్ధతిని అమలు జరపాలని డిమాండ్ చేస్తూ ప్రదర్శకులు నినాదాలు చేశారు. పోలీసు అధికారులు అభ్యర్థనలను నిరసిస్తూ ప్రదర్శకులు నినాదాలిచ్చారు.

ప్రదర్శన అనంతరం తహసీల్దార్ కార్యాలయం ఎదుట జహిరంగసభ జరిగింది.

భూమిశిస్తు హెచ్చింపును నిరసిస్తూ ముఖ్యమంత్రికి ఎంపచలసిన ఎజ్ఞాపనపత్రాన్ని ప్రదర్శకుల ప్రతినిధివర్గం దేవరకొండ తహసీల్దారుకు అందజేసింది.

జిల్లా కమ్యూనిస్టువార్టి నాయకులు శ్రీ అయిత రామచంద్రారెడ్డి జహిరంగసభలో ప్రసంగిస్తూ, బ్రహ్మానందరెడ్డి ప్రభుత్వం సుప్రీంకోర్టు తీర్పునుసైతం లెక్కచేయక, అదనపు భూమిశిస్తును వసూలుచేసేందుకు చూసుకొనటాన్ని తీవ్రంగా నిరసించాలి.

అక్రమంగా వేయబడుతున్న ఈ అదనపు శిస్తు భారాన్ని మోయగల స్థితిలో తెలంగాణా ప్రజానీకం లేదని, ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న ఈ అదనపు భూమిశిస్తు బిల్లు తక్షణ వ్యతిరేకమూ అన్యాయమూ అని ఆయన స్పష్టం చేశారు.

ఈ బిల్లుకువ్యతిరేకంగా ఆంధ్రప్రదేశ్‌లో ఇప్పటికిప్పుడే ఆందోళన ప్రారంభమైందని, రైతాంగం, వ్యవసాయ కూలీలు, ఐక్యంగా, ఈ బిల్లును ప్రతిఘటించాలని ఆయన ఉద్బోధించారు.

బంజరుభూములు పట్టాలివ్వటంలో జరుగుతున్న అవకతవకలను, అనర్హులకు ఆయన తీవ్రంగా నిరసించారు.

కాంగ్రెస్ నాయకుల సిఫార్సులు, ఒత్తిడి, బలిదంగానూ, ఆ పనికి తికమకపోయి అధికారులు మిస్యాయిలు కుట్టుంచాలకు బంజర్లను ఎట్టాల కిచ్చివేస్తున్నారు. పేద రైతాంగానికి బంజర్లకు పట్టాలివ్వటంలేదని ఆయన అన్నారు. జరుగుతున్న ఈ అక్రమానికి పరిష్కారించి ఆయన తన ప్రసంగంలో అనేక ఉదాహరణలిచ్చారు.

పేదరైతాంగం సమస్యలపై, పట్టిష్టమైన ఆందోళనోద్యమం ద్వారా, బంజర్లకు పట్టాలను సాధించుకోవాలని ఆయన ఉద్బోధించారు.

జిల్లా కిసాన్‌సభ నాయకులు శ్రీ వర్మత

(మిగతా 5 వ పేజీలో)

అవిశ్వాస తీర్మాన ప్రతిపాదన రేపటికి వాయిదా

రాష్ట్ర శాసనసభలో

హైదరాబాద్, సెప్టెంబరు 12

మంత్రిపర్గంపై వచ్చిన అవిశ్వాస తీర్మానాన్ని చర్చకు తీసుకోవాలని ప్రతిపాదకులు కోరనందున ఆ తీర్మానంమీద యీ రోజు చర్చపుంటదు అని స్పీకర్ శ్రీ బి. సుబ్బారెడ్డి నేడు శాసన సభలో ప్రశ్నోత్తరాల వ్యవధి ముగిసిన అనంతరం ప్రకటించారు.

అవిశ్వాస తీర్మానం ప్రతిపాదకుడు అనుమతిని రేపటి సమావేశంలో కోరతామని ప్రతిఘటించే ఆధ్వర్యం ఖర్చిస్తు నాయకుడు శ్రీ నాగిరెడ్డి ప్రకటించారు.

రెండుఅవిశ్వాసతీర్మానాలుఒకటిశ్రీ వి. కె పేర మరొకటి శ్రీ యు ఉ ణ లవన్నవి. హెచ్. రాజేశ్వరరావు టి. నాగిరెడ్డి వావిలాల గోపాలకృష్ణయ్య, సలాహుద్దీన్ ఒలైసి, శ్రీమతి తారకరామారావు పేర వున్నవని స్పీకర్ అంతకు ముందు సభలో ప్రకటించారు.

ఇలాంటి తీర్మానాలు ప్రతిపాదించినప్పుడు వాటిని ప్రవేశపెట్టినవి వెనువెంటనే పూనుకోవాలి లేకపోతే వాటికికాలదోషం పట్టవచ్చు అప్పుడు కొత్తగా తీర్మానానికి నోటీసు లివ్వాల్సివస్తుంది. అయితే, యిలా జరిగినప్పుడు తీర్మాన ప్రతిపాదనను ఉపసంహరించుకుపోవటంలో లేదా ఎలాగైనా దన చూసి చేయటాను అని స్పీకర్ అన్నారు.

కాంగ్రెస్ సభ్యుని ఉబలాటం

అయితే ప్రతిఘటించి తమ అవిశ్వాస తీర్మానాన్ని విరమించుకున్నప్పటి భావించవచ్చునా అని విజయవాడ కాంగ్రెస్ సభ్యుడు శ్రీ టి. వి. యస్. చలపతిరావు ప్రశ్నించారు

తీర్మాన ప్రతిపాదన కోసం యిచ్చిన నోటీసు యీ రోజుకైతే ముగిసిపోయినట్లే అని స్పీకర్ జవాబిచ్చారు.

ఉద్యోగుల శ్రమను దోపిడి చేయజూస్తున్న ప్రభుత్వం

పే కమిషన్ నివేదికపై 2 వ రోజు చర్చలో పాల్గొంటూ కమ్యూనిస్టు సభ్యులు శ్రీ జి. శివయ్య విమర్శ

['విశాలాంధ్ర విలేకరి']

హైదరాబాద్ సెప్టెంబర్ 12

"గత సంవత్సరాలలోపోలుస్తున్నప్పుడు ఈ సంవత్సరం ప్రభుత్వ పాలన వ్యయం తగ్గిపోయింది, దాని ప్రభుత్వం పాలన వ్యయం పెరిగిపోయిందని వాదించి దాని ద్వారా తన ఉద్యోగుల శ్రమను దోపిడీ చేయాలని చూస్తున్నది అని ఏకసభ్య వేతన సంఘ నివేదికపై రెండవరోజు చర్చలో కమ్యూనిస్టు సభ్యులు శ్రీ జి శివయ్య అన్నారు.

"1958-59 సంవత్సరంలో ప్రభుత్వ పాలన వ్యయంమొత్తం రెవిన్యూవ్యయంలో 28 శాతంవున్నది 1966-67లో అది 24 శాతం మాత్రమే. ధరలు పెరిగిపోతున్న ఈ రోజులలో ప్రభుత్వోద్యోగులు కారిస్తున్న జీతాలలో సరిపడకోలం కిష్టం. జాతీయ తలసరి ఆదాయంలో ఖర్చుసూన పోయినప్పుడు ప్రభుత్వోద్యోగులు మెరుగుపడిపోతున్నారన్న వాదన తప్పు అని తేలుతున్నది. తాత, బిర్లా, వారి అనుచరులు అధికాదాయం కలుపుకుంటే పై అంచు పెట్టాలి ఉద్యోగులు, పైదిగువ తరగతుల్ని తరిమివేయటం తప్ప లేకపోతున్నారు అని శ్రీ జి శివయ్య అన్నారు.

ఇది అంతకు గారడీ అప్పు అంతకోటి కాదు. పై అప్పుపుస్తకాలు ప్రతిఘటనగా ఉద్యోగులు అనుకోవలసిన పెరిగి పోతున్నది. నిత్యవుల, పైకెక్కాయి తగ్గిపోతున్నది. లోపాలు అన్నిటిని సరిదిద్దవలసిన బాధ్యత తొలగించకపోతే" అని శ్రీ శివయ్య అన్నారు.

ఉద్యోగులు పిచ్చిగాలు ఈ సంఘ సమావేశం జరిగింది. ఇప్పుడుకూడా ఉద్యోగులలో నున్న తరగతులు, వ్యత్యాసాలు తొలగిపోలేదనీ, తెలంగాణాలో అసిస్టెంట్ పోలీస్ ప్రాసిక్యూటర్ అని పిలిచేవారినే, ఆంధ్రాలో ఇప్పుడుకూడా పబ్లిక్ ప్రాసిక్యూటర్లనే పిలుస్తున్నారని' శ్రీ శివయ్య అన్నారు.

ముఖ్యమంత్రి సమాధానం

ఏకసభ్య వేతనసంఘం నివేదిక సిఫారసులను అరికట్టించుకున్నట్లు తక్కువ వేతనాలు పొందేవారిపట్ల ప్రభుత్వం సానుభూతి దృష్టితో చూస్తాదని ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి నేడు శాసనసభలో చెప్పారు.

వేతన సంఘం నివేదికపై రెండురోజులు జరిగిన చర్చకు సమాధానమిస్తూ ముఖ్యమంత్రి ఈ విషయం చెప్పారు.

వేతన విధానాలలోని లోపాలను తొలగించుటకు సి. రంగు చేసేందుకు గతంలో రెండు వేతన కమిటీలు నియమించబడినాయని చెప్పారు. ఒకదానికి తాను అధ్యక్షుడనని, రెండవది వ్యవస్థ కమిటీ అని చెప్పారు.

శ్రీ కృష్ణారావు ఏకసభ్య వేతన సంఘం కాలపరిమితి పొడిగించి నప్పటికీ అనుకున్న వ్యవధిలోపల తాత్కాలిక నివేదికను సమర్పించాలని కోరటం జరిగిందనీ, కమిషన్ సమర్పించిన ఆ నివేదికను కొద్ది మార్పులతో ప్రభుత్వం అంగీకరించిందని చెప్పారు

తక్కువ సంఖ్యలో ఉన్నవారు ఉపయోగకరమైన పాదనలు చేసినందుకు తాను సంతోషిస్తున్నాను. కాబట్టి అయినే ఈ విషయాన్ని నిర్ణయిస్తారని ముఖ్యమంత్రి అన్నారు.

ఎమ్. ఏ. రాజగోపాల్ తన సమాధానంలో ఏకసభ్య వేతన కమిటీ శ్రీ గౌతు లచ్చన్న అడిగారు

స్పీకరు మార్చింగ్‌ను బుధవారంనాటికి వాయిదా వేశారు.

నానక్ సాగర్ డామ్ ప్రమాదం

మృతుల సంఖ్య 500 లకు పెరగవచ్చునని మంత్రి వెల్లడి

రూ. 10 కోట్లనష్టం వాటిల్లినట్లు వెల్లడి

ఢిల్లీ, సెప్టెంబరు 12

ఉత్తరప్రదేశ్‌లోని నానక్‌సాగర్ డాం ఇద్దలై, వరదనీరు గ్రామాలను ముంచివేసిన ప్రమాదంలో మృతులసంఖ్య 500 వరకు చేరేట్లు కన్పిస్తున్నదని ఉత్తరప్రదేశ్ ఆరోగ్యమంత్రి శ్రీ ప్రతాప్‌సింగ్ నేడిక్కడ పత్రికా విలేకరులతో మాట్లాడుతూ అన్నారు.

నానక్‌సాగర్ డాం ప్రాంతాన్ని మంత్రి ప్రతాప్‌సింగ్ నిన్న దర్శించారు ఆనకట్ట ఇద్దలైనందున 10 కోట్ల రూపాయలు విలువచేసే నష్టము, అస్తిపాస్తులు ధ్వంసమైనట్లు అంచనా వేశారు.

నానక్ సాగర్ డాంకు చెందిన ఇరిగేషన్ ఇంజనీర్ సిబ్బంది అత్యంత నిర్లక్ష్య ధోరణి ప్రదర్శించినట్లు పేర్కొనుండి అధికారులు, ఆనదికారులు తనకు సిద్ధాంత చేశారని ఆరోగ్యమంత్రి చెప్పారు. ఆనకట్ట విషయంలో బాధ్యతలు నిర్వహిస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని, ఈ ప్రమాదంపై ప్రభుత్వం నియమించనున్న విచారణ సంఘం దర్యాప్తు ప్రారంభించేందుకు ముందుగానే ఆ అధికారులను ఉద్యోగాలనుండి తొలగించాలని కోరుకూ ఢిల్లీకు విజ్ఞప్తులు వచ్చాయని శ్రీ ప్రతాప్‌సింగ్ చెప్పారు

బీహార్‌లో వరదలు: అపార నష్టం

పాట్నా, సెప్టెంబరు 12

షాబాదు జిల్లాలో గంగానది వరదల ఉధృతంగా అపార నష్టం సంభవించింది. 4 లక్షలకు పైగా జనాభా గల 350 వరదనీటి మైళ్ళ భూభాగం జలమయ మయింది ఈ ప్రాంతంలో 400 గ్రామాలకు పైగా వున్నవి.

సరన్ జిల్లాలో 17 మైళ్ళపొడవున భూమి నీటిలో మునిగిపోయిందని, 12 వేల ఎకరాల మొక్కజొన్న, 1000 ఎకరాలలో వరిపంట నష్టమయిందని ఛపరపూర్‌కు చెందిన వార్త తెలియచున్నది

గంగానది వరద ఉధృతంగా కోటి యాభయలు గంట నష్టపడిందని అగ్రా నుండి వచ్చిన వార్తా తెలుపుతున్నది.

బీహార్ హోలీసు మంత్రి శ్రీ రామానంద తివారి గత శనివారంనుండి ఖుర్సా డివిజన్‌లో పర్యటిస్తున్నారు.

వరద ఉధృతంగా ఇప్పటికి 200 ఇండ్లు కూలిపోయాయని అధికార సమాచారం తెలుపుతున్నది.

నాథులా వద్ద పోరాట విరమణకు భారత్ ప్రతిపాదన

నేటి మధ్యాహ్నం 2.30 గం॥ నుండి కాల్పులు నిలిచిపోయినట్లు తాజా వార్త

న్యూఢిల్లీ, సెప్టెంబరు 12

సిక్కిం సరిహద్దులో రేపటి ఉదయం తెల్లవారు జామున 5.30 గం॥ నుండి పోరాట విరమణను పాటించాలని భారత్ నేడు చైనాకు ప్రతిపాదించింది

పోరాట విరమణ జరిగితే తక్షణం ఆ రంగం నైపికాదికారుల సమావేశం జరగాలని కూడా భారత్ నేడు చైనా దౌత్య కార్యాలయానికి అందజేసిన పత్రంలో సూచించింది

నాథులావద్ద ఉద్రిక్త పరిస్థితిని చైనా ప్రభుత్వ దృష్టికి తెస్తూ ఆ పత్రంలో ఈ సూచనలు చేయబడినాయి. ఆ పత్రంలో ఇలా వుంది:

"సెప్టెంబరు 11 వ తేదీన అందజేసిన పత్రం అనంతరం జరిగిన పరిణామాలను ఉదహరిస్తూ ఈ పత్రాన్ని విదేశాంగ మంత్రిత్వశాఖ చైనా ప్రజా రిపబ్లిక్ దౌత్య కార్యాలయానికి అందజేస్తున్నది. సిక్కిం-టిబెట్ సరిహద్దు వద్ద కొనసాగుతున్న ఉద్రిక్త పరిస్థితిని చైనా ప్రభుత్వ దృష్టికి తెస్తున్నది.

విదేశాంగ వ్యవహారాల మంత్రిత్వశాఖ సెప్టెంబరు 11వ తేదీ లేఖలో, ఉభయ పక్షాలు తక్షణం పోరాట విరమణ జరపాలని సూచించింది. అయితే కాల్పులు కొనసాగుతున్నాయి. నాథులావద్ద వివాదాన్ని ఆమోదపరచేందుకూ, ఉద్రిక్తతను తగ్గించేందుకు భారతప్రభుత్వం ఈ క్రింది రెండు అంశాలను ప్రతిపాదిస్తున్నది.

1. సెప్టెంబరు 13 వ తేదీ, భారత కాలమానం ప్రకారం తెల్లవారుజామున 5.30 గంటలకు ఉభయ పక్షాలు పోరాట

(మిగతా 5 వ పేజీలో)

నల్లగొండజిల్లాలో పార్టీ శాఖకొక విశాలాంధ్ర ప్రతి

నల్లగొండ, సెప్టెంబరు 11

నల్లగొండ తాలూకాలో కమ్యూనిస్టుపార్టీ ప్రతిశాఖకు ఒక ప్రతి చొప్పున విశాలాంధ్ర పత్రికను తెప్పించాలని తాలూకా కమ్యూనిస్టు సమితి నిర్ణయించింది తాలూకా మొత్తం అన్ని ప్రాంతాల్లో ఆదనంగా 80 విశాలాంధ్ర ప్రతులు చందాలు కట్టించడానికి కార్యక్రమం తీసుకొన్నది.

సత్తెనపల్లి ముందంజ

సత్తెనపల్లి, సెప్టెంబరు 10

సత్తెనపల్లి తాలూకాలోని వివిధ ప్రాంతాలలోవిశాలాంధ్రదిన పత్రిక అదనంగా 25 ప్రతుల పెంపునకు తాలూకా కమ్యూనిస్టు సమితి కార్యక్రమం తీసుకున్నది.

సెప్టెంబరు 15 ప్రదర్శనపై ఆంక్షల ఉల్లంఘన

11 ప్రతిపక్షాల నాయకుల, ఇండిపెండెంటు శాసనసభ్యుల నిర్ణయం

(విశాలాంధ్ర విలేకరి)

హైదరాబాద్, సెప్టెంబరు 12

ఆదనపు భూమిశిస్తుబిల్లును నిరసించేందుకు ప్రతిఘటనకు ఉమ్మడిగా 15 వ తేదీన తలపెట్టిన ప్రజాప్రదర్శనపై ప్రభుత్వం విధించిన ఆంక్షలను ఉల్లంఘించి ప్రదర్శన జరిపి తీరుతామని ఎదకొంటు ప్రతిఘటనకు చెందిన అగ్రనాయకులు పత్రికల ఎదుటలేచిన ఒక ప్రకటనలో తెలియజేశారు.

15 వ తేదీ సాయంత్రం 4.30గంటలకు, న్యూ ఎంఎల్‌ఏ. క్వార్టర్స్‌నుండి ప్రదర్శన ప్రారంభ మౌతుంది. ఈ ప్రదర్శనలో వివిధ గ్రామాలనుండి వచ్చిన లారీలతోపాటు ప్రతిపక్షాలకుచెందిన శాసనసభ్యులుకూడాపుంటారు. నేడు శాసన సభలో ప్రదర్శనపై ప్రభుత్వం విధించిన ఆంక్ష గురించి ఉద్రిక్తమైన చర్చ జరిగింది. ఆ సమయంలోనే ప్రతిపక్ష పార్టీల నాయకులుసమావేశమైనిర్ణయంతీసుకున్నారు

ఈ ప్రకటనపై సంతకం చేసిన వారిలో శ్రీ యు తు ల స్వర్ణ వేణు య్య (కమ్యూ), గౌతు లచ్చన్న (స్వతంత్ర), టి. నాగిరెడ్డి (మార్క్సిస్టు) కొండా రాఘవరావు (జన కాంగ్రెస్) ఎ. మాధవరావు (జన సంఘ్), సలాహుద్దీన్ ఒవైసీ (మజిస్ జె. ఈశ్వరరావు (రిపబ్లికన్), కె. బుచ్చి రాయుడు (యస్ యస్. పి), వావిలాల గోపాలకృష్ణయ్య (ఇండి). సి. వి. కె. రావు (ఇండి), టి. లక్ష్మారెడ్డి (ఇండి) వున్నారు.

15 వ తేదీ ప్రదర్శనపై విధించిన ఆంక్షను విరమించేది లేదని ముఖ్యమంత్రి స్వయంగా చెప్పిన దృష్ట్యా యీ నిర్ణయం తీసుకున్నామని వారు తెలియజేశారు. ప్రతిపక్షాలు ఉమ్మడిగా చేసిన ఎజ్ఞప్తిని సైతం ఆయన ఖాతరు చేయ నిరాకరించారన్నారు.

కాంగ్రెస్ శాసనసభ్యులకు ముఖ్య మంత్రి తాఖీదు

హైదరాబాద్, సెప్టెంబరు 11

ఆదనపు భూమిశిస్తు బిల్లు రాష్ట్ర మంత్రి వర్గంపై అవిశ్వాస తీర్మానం వంటి ముఖ్య సమస్యలు ప్రస్తుత శాసన సభా సమావేశంలో వచ్చిన వన్నుల దృష్ట్యా కాంగ్రెస్ శాసన సభ్యులంతా ప్రతిరోజూ ఎరిగా శాసనసభ సమావేశాలకు హాజరుకావాలని కోరుతూ కాంగ్రెస్ శాసనసభా పక్ష నాయకులు, ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి కాంగ్రెస్ సభ్యులందరికీ సర్క్యులర్ జారీ చేశారు.

విద్యాశాఖ డైరెక్టర్‌పై హక్కుల తీర్మానం

శాసన సభలో చర్చ

హైదరాబాదు, సెప్టెంబరు 11

నేడు శాసనసభలో శ్రీ రాజగోపాలరెడ్డి (కాం) ప్రవేశపెట్టిన కోర్కెల తీర్మానం చర్చకువచ్చింది.

తాను అగస్టు 31 వ తేదీన విద్యాశాఖ డైరెక్టరుకు, అవసరమైన ఒక విషయంపై కలుసుకోనటానికి వెళ్ళగా ఆయన "ఈ ఎమ్. యల్. ఏలు యిలావచ్చి నాదగ్గిర వాదువెయ్యటం నాకిష్టంలేదు" అని ఆ డైరెక్టరు శ్రీ ఎం. వి. రాజగోపాల్ కోపంగా అన్నారని ఇది ఒక సభ్యునికి సభకూ కూడా అవమానకరమైన విషయం అని శ్రీ రాజగోపాలరెడ్డి అన్నారు.

ఇటీవల కాంగ్రెస్‌లో వర్గాలేర్పడటంవల్ల అందులో ఒకభాగం పరిపాలనా విషయాల్లో జోక్యం కలుగచేయటానికి యత్నిస్తోందని శ్రీ ప్రగడ కోటయ్య అన్నారు.

కమ్యూనిస్టు సభ్యులు సి. హెచ్. రాజేశ్వరరావు, టి. నాగిరెడ్డి, సి. ఎ. కె రావు, చలపతిరావు, మాధవరావు, తెలుగు సభ హక్కుల కమిటీకి ముఖ్యంగా పంపాలని కోరారు

ఆ డైరెక్టరు ఈ సంబంధపడ్డ ఒక రిపోర్టును పంపారనీ, సభ్యుని అవమానించిన నిదరంగా తాను ఏమీ అనలేదని అందులో పేర్కొన్నారనీ విద్యామంత్రి శ్రీ టి. వి రామారావు అన్నారు

సభాహక్కుల తీర్మానం రోటీను, తైరెక్టరు పంపిన సమాధానం మాకా స్వీకరించుచున్నాని, కాబట్టి ఆయనే ఈ విషయాన్ని నిర్ణయిస్తారని ముఖ్యమంత్రి అన్నారు.

ఎమ్. ఏ. రాజగోపాల్ తన సమాధానంలో ఏకసభ్య వేతన కమిటీ శ్రీ గౌతు లచ్చన్న అడిగారు

స్పీకరు మార్చింగ్‌ను బుధవారంనాటికి వాయిదా వేశారు.

బహిరంగసభ

ప్రధాన వ్యక్తిగా కమ్యూనిస్టు నాయకులు శ్రీజోగేంద్రశర్మ

హైదరాబాద్, సెప్టెంబరు 12

సెప్టెంబరు 13 వ తేదీన బార్కినార్ సమీపంలోని పాంక్‌మొహల్లో వద్ద జరిగే జహిరంగసభలో భారత కమ్యూనిస్టుపార్టీ జాతీయ సమితి కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ జోగేంద్రశర్మ ప్రసంగిస్తారు.

ఆయన మీకాడు పరిస్థితిని, ఇతర కాంగ్రెసేతర ప్రభుత్వాల పరిపాలనను వివరిస్తారు.

శాసనమండలిసభ్యులు శ్రీ ముద్దం మొహియుద్దీన్ తదితరులుకూడాసభలో ప్రసంగిస్తారు.

13వ తేదీన చార్మినార్ వద్ద బహిరంగసభ

ప్రధాన వ్యక్తిగా కమ్యూనిస్టు నాయకులు శ్రీజోగేంద్రశర్మ

హైదరాబాద్, సెప్టెంబరు 12

సెప్టెంబరు 13 వ తేదీన చార్మినార్ సమీపంలోని పాంక్‌మొహల్లో వద్ద జరిగే జహిరంగసభలో భారత కమ్యూనిస్టుపార్టీ జాతీయ సమితి కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ జోగేంద్రశర్మ ప్రసంగిస్తారు.

ఆయన మీకాడు పరిస్థితి, ఇతర కాంగ్రెసేతర ప్రభుత్వాల పరిపాలనను వివరిస్తారు.

శాసనమండలిసభ్యులు శ్రీ ముద్దం మొహియుద్దీన్ తదితరులుకూడాసభలో ప్రసంగిస్తారు.

ఆంధ్రా సుగర్స్ బోనసు బకాయి రు 3 లక్షలు

శ్రీ పి. తిమ్మారెడ్డి వెల్లడి

హైదరాబాద్ సెప్టెంబరు 12

చెరకు ఉత్పత్తిదారులకు ఆంధ్రా సుగర్స్, తమకువారు బోనసుగా రు 3 లక్షలు చెల్లించవలసివున్నదని, వడ్డీ లేకుండా ఆ మొత్తాన్ని 3 వాయిదాలలో, వడ్డీతో అయితే 9 మాసాలలోనూ ఆ మొత్తాన్ని చెల్లించనుని భారత ప్రభుత్వం ఉత్తర్వు చేసిందని వ్యవసాయమంత్రి శ్రీ పి. తిమ్మారెడ్డి నేడు శాసనసభలో ప్రశ్నోత్తరాల సమయంలో శ్రీ పిడూరి ప్రభాకర చౌదరి (కమ్యూ) ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. ఈ ఉత్తర్వు ప్రకారం దానాన్ని చెల్లించకపోతే తీసుకోవలసిన చర్యను గురించి ప్రభుత్వం పరిశీలిస్తున్నదని చెప్పారు.

ఈ విషయమై యూనియన్ రిట్ పిటిషన్ దాఖలుచేసిన విషయం, తిరిగి దానిని ఉపసంహరించుకున్న విషయాన్ని కూడా

(మిగతా 5 వ పేజీలో)

భూమిశిస్తు హెచ్చింపు బిల్లు అమలుజరిపితే తీవ్ర పరిణామాలు

సెలెక్టుకమిటీలో ప్రతిపక్షసభ్యుల భిన్నాభిప్రాయ ప్రకటన

హైదరాబాద్, సెప్టెంబరు 11

శ్రీయుతులు తరిమెలనాగిరెడ్డి, సి. హెచ్. రాజేశ్వరరావుల సంయుక్త 'భిన్నాభిప్రాయ ప్రకటన'లో ఈ విధంగా అన్నారు. "ప్రస్తుత ఆర్థిక పరిస్థితి చాలా క్లిష్టదశను చేరుకోవున్నదని మేము హెచ్చరిస్తున్నాము వ్యవసాయ ఉత్పత్తులధరలు తిరిగితీవ్రమైన అస్థవ్యస్తతను గురవుచున్నాయి ఉదాహరణకు వేరుశనగ ధర చాలా హెచ్చుగా పడిపోతున్నది. అది ఎక్కడఆగుతుందో ఊహించలేకపోతున్నాయి 6 నెలల్లో బియ్యం ధర 7 నుండి రు.10 కి పడిపోయింది. ప్రస్తుతధర వాడా ప్రమాదకరంగా వ్యత్యాసాలుకలిగివున్నది. ఎగుమతివ్యాపారం కొద్దిపరిమాణ క్రితంయందే నిలిచిపోయి వుంది. అయితే వ్యవసాయ ఉత్పత్తికి, రోజువారీవిని యోగానికి అవసరమైన ఎరువులు యంత్రపరికరాల ధరలు హెచ్చుగాయి కిరాయిలు అంటుంటున్నాయి. ఆర్థిక తికోగ్రవం. యూనిటుల తగ్గింపువల్ల కలిగిన ప్రత్యేల్పాలం ఈ రెండిటి లోనూ గల పైరుద్యాలు వ్యవసాయ ఆర్థిక పరిస్థితిలో యిప్పటికే తీవ్రమైనకల్లోలాన్ని కలిగించాయి.

శ్రీయుతులు అప్పన్న, రత్నసభాపతి యడ్లపాటి వెంకట్రావుల భిన్నాభిప్రాయప్రకటనలో "పూర్తిగా భూమిశిస్తు ఎత్తివేయడం, అయితే వ్యవసాయిక ఆదాయం మీద ఆదాయాలపాలిగావన్ను విధించాలని వుంది.

శ్రీయుతులు హెచ్.రాజా, సరస్వతిల్లో 'భిన్నాభిప్రాయ ప్రకటన'లో "ప్రస్తుత ప్రవేశపెట్టబడిన బిల్లు, యుద్ధంలోకి తీసుకుపోవడం తప్పదు చేయడమే 1962 భూమిశిస్తు బిల్లుపై మాదిరిగానే" అనివుంది.

ఈ బిల్లు అమలుపరిస్తే తీవ్ర పరిణామాలు ఏర్పడగలవని ప్రభుత్వాన్ని మేము హెచ్చరిస్తున్నాము అని వారు తమ భిన్నాభిప్రాయాన్ని తెలియజేశారు.

శాసనసభ ప్రశ్నోత్తరాలు

ఆదనపు పనులకు ఖర్చు

ఆదనపు పనులకు ఖర్చు ఎంత అవుతుందో ఆ పనులు ప్రారంభించేముందు అంచనా వేయటం జరుగుతుందని ఆర్థికమంత్రి శ్రీ పి. వి. రాజమన్నార్ శాసనసభలో ప్రకటించారు.

ఆర్థిక సంఘం

ఆర్థిక సంఘం నివేదిక ఆధారంగా రాష్ట్రాలకు కేంద్రం నుండి రావలసిన సొమ్ము గురించి ఆర్థికమంత్రి శ్రీ పి. వి. రాజమన్నార్ శాసనసభలో ప్రకటించారు.

ఆర్థిక సంఘం

ఆర్థిక సంఘం నివేదిక ఆధారంగా రాష్ట్రాలకు కేంద్రం నుండి రావలసిన సొమ్ము గురించి ఆర్థికమంత్రి శ్రీ పి. వి. రాజమన్నార్ శాసనసభలో ప్రకటించారు.

ప్రభుత్వ నిషేధ ఉత్తర్వులపై అసెంబ్లీలో వాయిదా తీర్మానం

తర్జన భర్జన అనంతరం స్పీకరు రూలింగ్ వాయిదా

హైదరాబాద్, సెప్టెంబరు 1

భూమి శిస్తు హెచ్చింపునకు నిరసనగా ప్రతి పక్షాలు ఈ నెల 15 వ తేదీన అసెంబ్లీ భవనం ఎదుట తలపెట్టిన ప్రజా ప్రదర్శనను నిరోధించే తలంపుతో, ప్రభుత్వం జంటనగరాలలో నిషేధాజ్ఞలు జారీచేయడంపై కమ్యూనిస్టు సభ్యులు శ్రీ సి హెచ్. రాజేశ్వరరావు, మార్క్సిస్టు సభ్యులు శ్రీ టి. నాగిరెడ్డి ఇండిపెండెంట్ సభ్యులు శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య సంయుక్తంగా ప్రతిపాదించిన వాయిదా తీర్మానానికి సభలో చర్చకు అనుమతివ్వటమా లేదా అనే అంశంపై నేడు శాసనసభలో తీవ్ర వాగ్యుద్ధం జరిగింది.

ప్రతిపక్ష సభ్యుల అక్షు సవాళ్ళమధ్య ముఖ్యమంత్రి తన ప్రసంగాన్ని కొనసాగించవలసి వచ్చింది. ఈ సందర్భంగా ఒకవేపు ముఖ్యమంత్రి, మరొకవేపు శ్రీ టి. నాగిరెడ్డి శ్రీ జి. లచ్చన్నలమధ్య వాద ప్రతివాదాలు తీవ్రస్థాయికి చేరుకున్నాయి.

భూమిశిస్తు హెచ్చింపు సమస్యపై తమ తమ వైఖరులను అధిక సంఖ్యాక ప్రజలు బలపరుస్తున్నారంటూ అటు ప్రభుత్వ పక్షం వారు, ఇటు ప్రతిపక్షాల వారు వాదించారు, పరస్పరం సవాళ్ళు విసరుకున్నారు.

ప్రభుత్వ భూమిశిస్తు విధానంపై ఇటీవల జరగిన ప్రత్యేకించి ఎన్నికల సందర్భంగా ఇప్పటికే ప్రజలు తమతీర్పు ఇచ్చారంటూముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి వాదిస్తూ పుండరీకం స్వతంత్రపార్టీ నాయకులు శ్రీ గౌతు లచ్చన్న ఈ సమస్యపై జనాభిప్రాయ సేకరణకు ప్రభుత్వం సిద్ధపడాలని లేదా ముఖ్యమంత్రి తన పదవికి రాజీ

బందరులో అధిక ధరల నిరసన సభ

(విశాలాంధ్ర విలేకరి)

బందరు, సెప్టెంబరు 12

దేశార్థిక వ్యవస్థపై గుత్తపెట్టుబడిదార్ల పెత్తనానికి వ్యక్తి చెప్పనంతకాలం, అధికధరలు, తిండి కరువు బ్లాక్‌మార్కెట్ వంటి సమస్యలు పరిష్కారంగాని, నిన్న యిక్కడ జరిగిన అధిక ధరల వ్యతిరేక సభలో మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ జోస్యభట్ల సత్యనారాయణ స్పష్టం చేశారు.

ఉప్పు, బట్టలు, జనపనార వస్తువులు వగైరా ఉత్పత్తులు పడుదలగాక నిల్వలుబడి పోతున్న, మార్కెట్టులోమాత్రం, వాటి ధరలు సామాన్యునికి అందుబాటులో లేకుండా పోతున్నాయంటే, ఆర్థిక వ్యవస్థ పెన ఉత్పత్తి, పంపిణీరంగాలలో కొద్దిమంది గుత్తపెట్టుబడిదారులనున్న బట్టు వారిసమాజాల కనుగుణంగా వ్యవహరించుతున్న ప్రభుత్వ ఆర్థికవిధానాలు కారణమని స్పష్టం చేశారు.

కాస్త ధరను తగ్గించి, ఉత్పత్తి పనివల అంజనేయులు (హార్బర్ వర్కర్స్). శ్రీయుతులు జి. వీరేశలింగరావు, విన్నకోట వెంకటేశ్వర్రావు (అభ్యుదయ సభల్లో మాట్లాడారు. అంతకుముందు వారసమితి ఆధ్వర్యాన ఆహార ప్రదర్శనలు, ఆర్.డి.ఓ.కు మెమోరాండం అందజేశారు. "మా వస్త్రాలు తినగల్గిన బియ్యాన్ని సరుకు చేయుటల నిందిగా కోరారు. బియ్యం సరకు ఎంపికికి దర్యాప్తు తీసుకోవాలని బియ్యంధరను తగుమట పెంచవాదని కోరారు.

అనునిత్యం పెరిగిపోయే తరలను ప్రభుత్వం నిరోధించాలని, బ్లాక్ మార్కెట్టును, అధిక లాభార్జనమల్ని అణచి వేయాలని, అప్పుడు ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం అని పించుకోగలదని కలెక్టరుకు సమర్పించిన మెమోరాండంలో స్పష్టం చేశారు.

అనంతపురము కిష్టు దుష్టాన్ని వెంటనే రద్దుచేయాలని. పూపీరోష్టు కొట్టివేసిన దుష్టాన్ని తిరిగి మరో యాంగిల్ ప్రజలపై మోపటం అంటే. "నేరస్తులే పాలకులవటం కాగలదని" అన్నారు.

బందరులో అధికారుల హోమీలు అరులను జరపనుని పట్టాభి మార్కెట్టులో నిరాహార వ్రతం చేస్తున్న మొదటి ఫొటో 1. ఆర్ తె మూర్తి 2. విన్నకోట వెంకటేశ్వరరావు 3. గోవాడ వీరేశలింగం. 4. రావూరి రాములు.

గుంటూరులో వ్యవసాయ కార్మిక ప్రదర్శన

(1 వ పేజీ తరువాయి)

300 మంది వ్యవసాయ కార్మికులు నేడు గుంటూరులో అరణ పరకాలు ధరించి అలూరా కార్యాలయం వద్దకు ఊరేగింపుగా వెళ్ళి వ్యవసాయ కార్మికుల కోర్కెలను వివరిస్తూ, విజ్ఞాపన పత్రాన్ని తహశీల్దారుకు సమర్పించారు.

గుంటూరు తాలూకా వ్యవసాయ కార్మిక సంఘ కార్యదర్శి శ్రీ సామ్యూల్ విజ్ఞాపన పత్రాన్ని సమర్పించారు.

పేదలకు పంచివేస్తున్న బంజరు భూములను, ఆదా పేరలకు పట్టాలివ్వాలని, పోరంబోకు ప్రదేశాలలో నివసిస్తున్న గృహ నిర్మాణానికి అవకాశ మీయాలని, కౌలు డిపోల ద్వారా కిలో 72 పైసలకు దొడ్డు బియ్యాన్ని సరఫరా చేయాలని, ధరలు పెరుగుదలను అరికట్టాలని, కోరుతూ విజ్ఞాపన పత్రం సమర్పించారు.

ఈక, తాటి చెట్లపై సుంకం హెచ్చింపుకు నిరసన

హైదరాబాద్, సెప్టెంబరు 11

ఈత తాటి చెట్లపై పన్ను హేతుకాకి హెచ్చింపుకు ఆంధ్ర, తెలంగాణ శాసనసభ్యులు శ్రీలక్ష్మీనరసింహరావు నిరుదలచేసిన ఒక ప్రకటనలో తన అభ్యంతరాన్ని వెలిబుచ్చారు.

ప్రభుత్వం తెలంగాణా ప్రాంతంలో చెట్లపై దాదాపు 25 శాతం పన్ను హెచ్చించింది.

ఈ దర్శ ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి, సుంకాల మంత్రి శ్రీ సత్యనారాయణ రావుల హామీలకు విన్నంగా వుందని శ్రీ లక్ష్మన్న పేర్కొన్నారు.

ఇది అన్యాయమే కాకుండా న్యాయ విరుద్ధమైన పనిగా కూడా అని ఆయన అన్నారు. ఈ పన్ను విషయం ముందుగా తెలియకపోవ్వ లేదు కనీసం చెట్లు వేలం జరిగిన సమయంలో నైనా దీని విషయం జెట్టిపెట్టలేదు అగ్రం 22 న ఈ ఉత్తర్వు వేశారు ప్రభుత్వం చేస్తారా. ఆ సమయంలో అని ప్రజలకు ప్రకటించకపోవటం శ్రీ లక్ష్మన్న విమర్శించారు.

ముగ్గురు ఎన్నికల సంరంభం

కమ్యూనిస్టు పార్టీపై మార్క్సిస్టుల అసత్య ప్రచారం

ఖమ్మం పట్టణ సమితిఖండన

ఖమ్మం, సెప్టెంబరు 12

తమకు బలంలేని చోట్లల్లో స్వతంత్ర పోటీ పెట్టి ఖమ్మం ముని సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ వాది అయినందు ధారెడ్డి గ్రూపు విజయానికి కమ్యూనిస్టులు తోడ్పడుతున్నారని అసత్యాలో మార్క్సిస్టులు ప్రచారాన్ని అసత్య ప్రచారాన్ని ఖండిస్తూ ఖమ్మం పట్టణ కమ్యూనిస్టుసమితి నేడొక పత్రికా ప్రకటన గావించింది.

ఆ ప్రకటనలో యిలా వుంది:

"ఖమ్మం పట్టణంలో ఏ సందర్భంలో నైనా కాంగ్రెస్‌తో కలసిన దాఖలా లేనేదు. మార్క్సిస్టులు తేగతంలో జరిగిన అధ్యక్షుడ్కి ఎన్నికలలో నిస్తారెడ్డి వర్గంతో కలసి అధ్యక్షునిగా వచ్చారు. వారికి ప్రతిగా నిస్తారెడ్డి వర్గానికి చెందిన శ్రీ కోనా ఎట్టాబిరావయ్యగారిని ఎన్నికటిప్ పెండుగా ఓటర్లతో ఎన్నిక ఎన్నారు.

ఈరోజు జరిగే ఎన్నికలలో 3, 11, 14 వార్డులలో కాంగ్రెసుకు వ్యతిరేకంగా పోటీ పెటలేదు. దీనికి ప్రతిపలంగా 17, 18 నియోజకవర్గాలలో మేము పోటీ లేకుండా చేసుకున్న విషయం ఎవరికి తెలియదు. ఇంత చరిత్ర మీద వుండగానే ఎమ్మెలను యెందుకు నిందించారో?

నాయమూత్రపులు బలం ఎవరిది?

మేము పోటీచేయుచున్న 7 వార్డులలో మాకు నామమాత్రపు బలం ఉన్నదని ప్రకటిస్తున్నాము. 62 లోని వార్డు అభ్యర్థులలో ఓటులో కనీసం మీవెంట 100 కి 40 మంది కూడా లేకపోగా. ఆరవ వార్డులోనే 100 కి 50 మంది తమ వారేనని మాపార్టీ ఉన్నారనే విషయం ఎరుకి పోకండి

61 జరిగిన మైనర్ ఎలక్షన్‌లో 5, 6 వార్డులలో మేము పోటీ పోరాడం జరిగింది మీ ఓటమి అన్నదే ప్రచారంలేదు పార్టీగా మరి నుండి మీరు వెళ్ళిపోయిన తోడుతో ఉప్పారంభం అయిందని భావించండి సదుద్దేశాన్ని గుర్తుంచు ఎమర్జెన్సీ సమయం సాధ్యం అవుతుందనేదానికి మనుజుడే మొక్కరమే విజయాన్ని సాధిస్తుందనే రీతిలోనే మీ ఓటమికి కారణం.

ఇంకా తో పాటు భారతదేశంలో మీ మార్క్సిస్టు పార్టీలోవున్న వీరికలలో భాగంగానే ఖమ్మం పట్టణంలోకూడా పెద్ద వీరిక ఏర్పడి మీలో మీరు పోట్లాడుకొంటున్నారు.

ఐక్యతా యత్నానికి వెన్నుపోటు

అనవసరంగా కొంతమంది బైట వదలాల్సా. ఖమ్మం ఎటువంటి ఎన్నికలలో పాల్గొనుచున్న విజయాలను రక్షించు కొనాలన్న మన ఉభయ పార్టీల ఐక్యత ఒక్కటే మార్గం అని మరు ఎంత తొందరలో గుర్తిస్తే అంత మంచిది

మన ఉమ్మడి పార్టీలు ఏకంగా కలసి పోటీ చేయుటకై మనం దర్శించు కుండా ఎవరి కమ్యూనిస్టు సమితి మిమ్మలను కోరుతున్నది. ఎన్నికల తేదీలు వస్తాయనగానే ఖమ్మం కార్య వర్గ సభ్యులు లక్ష్మీ నర్సయ్యగారి వద్దకు మా జిల్లా ఖమ్మం యువనాయకులు వెళ్ళగా ఎన్నికలవిషయమే మాట్లాడుటకు నిరాకరించారు. తమరి పట్టణం సమితి తరపున మిత్రులారమిటీకి పట్టణ కమిటీకి ఉత్తరాలు వ్రాయగా దానికి సమాధానమే యివ్వలేదు. పైగా నామినేషన్ల అరుదు గడువు 1 వ తేదీకి 6 గంటలకు ఉండగా 1 గంటకు 10 వ వార్డు పోటీచేసిన యువకుడు మేము బలపరచామని చెప్పాడు దానిపై మరుసటి నరసింహారావుగారు. బోడిపాటి వెంకటేశ్వరరావుగారితో మాలాంటి యువకులు మందిని కాపు అని చెప్పకు అని గింపి, ఎందు ఉదయం 6 గంటకు మూడు ఎన్నికలలో మీరు పార్టీ అభ్యర్థి ఓడిపోయిన సీటులు మాకు యిస్తామని చెప్పుట కాదుగాదు అని యిచి మన ఉభయులను ఏకంచేయుటకు తోడ్పడు అని చెప్పుట జరిగినది. మరు మార్పుకు తాత్కాలికంగా ఎవరికీ ఏమీ చేయుట ఉద్దేశ్యం ఉంటే ఉపసంహరణ తేదీలోపు మనం మాట్లాడుదాము అని చెప్పడం జరిగింది

ఓటర్లకు విజ్ఞప్తి

మార్క్సిస్టుకమ్యూనిస్టులకంటా ఇతరులు మాపనిచేసే ప్రచారాన్ని నమ్మి వద్దు. కమ్యూనిస్టుపార్టీ మీమ్మల్ని కాంక్షించి మిత్రులు, శ్రేయోభిలాషులు కనుక 11 వ వార్డు వరకు పోటీ చేయుచున్న కమ్యూనిస్టు అభ్యర్థులను గెలిపించుమని ఖమ్మం పట్టణ కమ్యూనిస్టుసమితి ఓటర్లను కోరుచున్నది.

పరిశ్రమల మంత్రి సోవియట్ పయనం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 12

కేంద్ర వాణిజ్యమరియు పరిశ్రమల మంత్రి శ్రీ నందా ఆల్ ఇండియా రేడియో తదితర 7 దేశాలలో నెలరోజులు పర్యటనకై నేడు కొలంబోనుండి బయలుదేరారు. ఆయనతో పాటు వాణిజ్యమరియు పరిశ్రమల శాఖ కార్యదర్శి శ్రీ ఆర్. ఎ. ముదలియార్, ఆర్థిక సలహాదారు పి.వి. మెనోన్ వెళుతున్నారు.

కార్మికవర్గంలో తంపులు పెట్టి రాజమండ్రి పేపరు మిల్లు మేనేజిమెంటు కుత్సిత వైఖరి

ఎ. పి. టి. యు. సి. అధ్యక్షుని నిరసన: నిరాహారదీక్షను బలపరుస్తూ ప్రకటన

[విశాలాంధ్ర విలేకరి]

రాజమండ్రి, సెప్టెంబరు 12

రాజమండ్రి పేపరు మిల్లు కార్మికుల పోరాటాన్ని బలపర్చకపోవడం కోసమా ఎ. పి. టి. యు సి అధ్యక్షుడు శ్రీ జోస్యభట్ల సత్యనారాయణ కార్మిక వర్గానికి విజ్ఞప్తి చేశారు ఆయన ప్రకటనలో ఇలా వుంది:

"రాజమండ్రి పేపరుమిల్లు యాజమాన్యం మిల్లును కొన్నప్పటి నుండి కార్మికులను నానా హింసలకు గురిచేస్తున్నారు. వారిపాలిట పేరాసి యువ్వడమేగాక, కంట్రాక్టు పద్ధతిని తప్పించి వారికి పర్మనెంటు ఉద్యోగాలు యివ

విశాలాంధ్ర

కామరాజు కడుపుమంట!

కాంగ్రెసు పార్టీ నేటికీ కేంద్రంలో ప్రభుత్వాధి నేతగావుంది రాష్ట్రాలలో గుత్తాధిపత్యాన్ని కోల్పోయినా, మైసూరు, ఆంధ్ర బొంబాయి, అస్సాం మొదలైన రాష్ట్ర ప్రభుత్వాలపై యింకా పెత్తనం సాగించుతున్నది.

అందుచేత కాంగ్రెసు పార్టీనా యధికారంపై ప్రత్యేక బాధ్యత వుంది ఇరవై సంవత్సరాలుగా కేంద్రంలోనూ. రాష్ట్రాలలోనూ ప్రభుత్వంపై గుత్తాధిపత్యాన్ని చెలాయించిన పెద్దమనుషులు. ఎన్నికల్లో కాంగ్రెసుపార్టీ ఓటమి అనంతరం ఏర్పడిన కొత్త ప్రభుత్వాల యెడల ఓర్పు. సహనం ప్రదర్శించడం అవసరం

పరిపాలించే హక్కు కాంగ్రెసుపార్టీకి మాత్రమే వున్నట్లుగానూ ప్రస్తుతమున్న కాంగ్రెసేతర మంత్రివర్గాలకు ఆ దక్షత లేనట్లుగానూ ప్రవర్తించితే, అది కేవలం కాంగ్రెసు నాయకమ్మన్యుల కుళ్లు బోతుతనాన్ని మాత్రమే నిరూపించుతుంది. ప్రజలిచ్చిన తీర్పు యెడల ప్రజాస్వామ్య సూత్రాల యెడల తమ కేమాత్రం గౌరవం లేదని తమ అసహనంద్వారా కాంగ్రెసు పెద్దలే రుజువు చేసిన వారౌతారు.

కాంగ్రెసు అధ్యక్షులైన శ్రీ కామరాజునాడార్ తమిళనాడుపర్యటనలో ఈమధ్య యిచ్చిన ఉపన్యాసాలు. డి ఎం కె మంత్రివర్గంపై చేస్తున్న విషప్రచారం ఆయన కేమాత్రం గౌరవ ప్రతిష్ఠలను చేకూర్చవు

తమిళనాడులో ధాన్యసేకరణ ధరలను పెంచాలని కాంగ్రెసు అధ్యక్షులు ఒకసభలో వాదించారు ధాన్యసేకరణ పేరుతో రెండు మూడెకరాలున్న రైతులను బాధపెడుతున్నట్లుగా కామరాజు అధిక్షేపించారు అంతేకాదు మెట్టపొలాలపై భూమిశిస్తును రద్దుచేయడం వల్ల వ్యవసాయదారులకు నిజమైన లాభం చేకూరదట! చిక్కులతో కూడిన వ్యవసాయ ఆదాయపు పన్ను వారి నెత్తిన పడుతుందట !!

ఇరవై యేళ్ళు తమ పార్టీ అధికారంలో వుండగా, ప్రభుత్వం నిర్ణయించిన ధాన్య ధరలు సక్రమంగాలేవని కామరాజుగారికి ఏనాడూ కన్పించలేదు డి. ఎం కె ప్రభుత్వం ఏర్పడి ఆరు నెలలైనా గడవక ముందే తమిళనాడులో ధాన్యసేకరణ ధర కేరళ-ఆంధ్ర రాష్ట్రాల్లో కంటే తక్కువగా వుందని కాంగ్రెసు అధ్యక్షులు కనిపెట్టారు. ఇది కడుపుమంటగాక మరేమిటి ?

వాస్తవం ఏమిటి లోగడ కూడా కొరత రాష్ట్రమైన కేరళలో ధాన్యం ధర మద్రాసులో కంటే హెచ్చుగానేవుండేది. మామూళ్ళ తరుణం దాటిపోయాక, సామాన్య రైతాంగం ధాన్యాన్ని అమ్మివేశాక, ఆంధ్ర - కేంద్ర కాంగ్రెసు ప్రభుత్వాలు ధాన్యం ధరపెంచి నిల్వ వ్యాపారులకు భూస్వాములకు అదనపు లాభం చేకూర్చాయి

నిల్వ వ్యాపారస్తులకు, మిరాశీదార్లకు తాబేదారుగా కాంగ్రెసు పార్టీ ఉపయోగపడింది కాని డి. ఎం కె అలా ప్రవర్తించలేదు అదివరకు నిర్ణయించిన ధరల ప్రకారమే మిరాశీదార్లనుండి ధనిక రైతుల నుండి నిల్వ ధాన్యాన్ని సేకరించడానికి అన్నాదొరై మంత్రివర్గం పూనుకుంది మిరాశీదార్లు, వారి కొమ్ము కాచిన హిందూ వగైరా గుత్తపత్రికలు నెలల తరబడి ధాన్యసేకరణపై లేవదీసిన గాలిదుమారమే అందుకు నిదర్శనం

ధాన్య సేకరణను సక్రమంగాచేయ గలిగినందునే అన్నాదొరై మంత్రివర్గం. మద్రాసు కోయంబత్తూరు నగరాలల్లో రూపాయికి పడిబియ్యం ప్రజలకు అమ్మించగలుగు తున్నది. భారత దేశంలో ఏయితర రాష్ట్రంలోనూ-మిగులు రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్‌లోసహా-ఆధరకు నేడు బియ్యం దొరకడంలేదు వాస్తవమిలావుండగా ధాన్య సేకరణే నేరమైనట్లుగా కామరాజు చిత్రించడం దారుణం !

మద్రాసు మాజీ ముఖ్యమంత్రి శ్రీ భక్తవత్సలం తియనల్వేలీలో ఉపన్యసించుతూ తమ చుప్పనాతిబుద్ధిని బయటపెట్టుకున్నారు రూపాయికి పడి బియ్యం అమ్మించడం సరికాదనీ, విఫలమౌతుందనీ జోశ్యం చెప్పి అతనికంటే ఘనుడు ఆచంటమల్లన అన్న చందంగా ప్రవర్తించారు వ్యవసాయదారుల నుండి ధాన్యం కొద్దిగా సేకరించి, తక్కిన ధాన్యాన్ని యిష్టమొచ్చినట్లుగా అమ్ముకునేందుకు స్వేచ్ఛ యివ్వాలని వాదించారు

కామరాజ్, భక్తవత్సలంగారల ప్రసంగాలు చూస్తే ఒకే విషయం తేటతెల్లమవుతున్నది. ధాన్యసేకరణలోనూ. బియ్యం చౌకగా ప్రజల కందించడంలోనూ అన్నాదొరై మంత్రివర్గం సాధించిన విజయాలమెదల కాంగ్రెసు అధినేతలకు ఓర్వలేనితనం మితిమీరింది. యుక్తాయుక్త వివక్షణశక్తి నశించి, సిగ్గువిడచి బజారున పడ్డారనిపించుతుంది

హిందీ ఫిల్మాలను ప్రదర్శించరాదన్న నినాదం లేవదీసిన తమిళనాడు విద్యార్థుల వుద్యమాన్ని కాంగ్రెసు అధ్యక్షులు అధిక్షేపించారు. నెహ్రూ యాపొందించినత్రిభాషా సూత్రానికి తాము కట్టుబడి వుంటామనీ, పార్లమెంటులాంటి చట్టాన్ని చేస్తుందనికూడ కామరాజు హామీ యిచ్చారు

ఇన్నేళ్ళుగా ఆ విషయాన్ని నాయిదా పేయడంవల్లనే కాంగ్రెసు ప్రభుత్వం దొడ్డి దారినబలవంతాన హిందీని లింక్‌భాషగా రుద్దబోతున్నదనే అనుమానాలు పెరుగుతున్నాయి.

లింక్‌భాషగా ఇంగ్లీషేవుండాలనీ హిందీ ఎన్నటికీ పనికిరాదన్న పొరపాటు భావాలు డి ఎం కె నాయకులకు వుండవచ్చు కాని హిందీ వ్యతిరేకత పెచ్చరిల్లడానికి ప్రధాన కారణం ప్రాంతీయ భాషల అభివృద్ధిని కాంగ్రెసు ప్రభుత్వం విస్మరించడమే

ప్రజలకిచ్చిన వాగ్దానాలను కాంగ్రెసు ప్రభుత్వం భగ్నం చేయడంవల్లనే జాతీయ సమైక్యతకు భిన్నమైన ధోరణులు ఉత్పన్నమయ్యాయి కాంగ్రెసు అధ్యక్షులు నేటికైనా తమ నేతాన్ని గుర్తించితే అన్ని ప్రజాస్వామ్యపక్షాలు సంప్రదించి భాషా సమస్యను పరిష్కరించవచ్చు అంతేగాని మిరాశీదార్లు గుత్త వ్యాపారులతో కలసి, కాంగ్రెసేతర మంత్రివర్గాలను కూలద్రోసేందుకు ప్రయత్నించుతూ భారతదేశ ఐక్యతను కాపాడే మొనగాళ్ళము తామేనని కామరాజ్ విర్రవీగడం మాత్రం క్షంతవ్యంకాదు

మంత్రివర్గంలో, ప్రభుత్వ శాఖల్లో విస్తరించిన బిర్లాల కబంధ హస్తం

జైహింద్ మొదట్యుఎం రోజుల్లో బిర్లాల దేశభక్తి గురించిన ఒక తమాషా కథ ప్రచారంలో వుండేది వీరి కుటుంబం పెద్ద వాలా గొప్ప దేశభక్తుడని ప్రతీతి. ఇంగ్లీషువారు ఉప్పు పండే, వాళ్ళ దేశ భూభాగం అంత మేర పరచినన్ని కరెన్సీ నోట్లు యిచ్చి భారతదేశానికి స్వతంత్రం కొనివేస్తానన్నారట.

ఏమో కానుంద గాంధీ ద్వనిందే యీ కథ నిజమో, అబద్ధమో చెప్పలేం గాని యీనాడు బిర్లా కటుంబం పూనదేశ రాజకీయ, ఆర్థిక వ్యవస్థను యావత్తు కొనిస్తూ వుండినదంలో మాత్రం యేమీ సందేహం లేదు.

స్వతంత్రం వచ్చిన యీ 20 ఏళ్ళ దరిమిలా వీరి ఆర్థికాధికారం, దాని వెంటనే రాజకీయ ప్రాబల్యం ఎంతదూరా వచ్చిందీ అంటే విస్మయాంటి, ఇందిరా గాంధీని బలపరిచే పత్రిక, అసలు కేంద్రంలో వున్నది బిర్లాల ప్రభుత్వమా కాంగ్రెస్ ప్రభుత్వమా అని ప్రశ్నించింది. శ్రీ అట్టుల్ బిహారీ బాజ్. యస్ టి యస్ సి. ప్రముఖులో ఒకరు. ఆయన రాజ్యసభలో మాట్లాడుతూ బిర్లా డబ్బు వున్నవాడు మంత్రివర్గంలో అనేకమంది వున్నారన్నారు. సీమీద ఆ సభలో పెద్ద దుమారమే రేగింది.

మంత్రులే కాదు. మొత్తం ప్రభుత్వ ఉన్నత అధికారవర్గాలన్నీ బిర్లా కంపెనీల వశమయింది. ప్రభావం పెట్టుకుంది. ఎన్ని లక్షల. కోట్ల పన్నులు ఎగవేసినా, ఎన్ని లైసెన్సు కుంభకోణాలు చేసినా ప్రభుత్వం యీ బిర్లాలనేమీ చేయలేకుండా వుంది.

దేశ ఆర్థిక వ్యవస్థమీద కాదా. బిర్లాలు మొదలైన గుత్త పెట్టుబడిదారీ సంస్థల ప్రాబల్యాన్ని అర్థం కొడిశే తన్న మన దేశపురోభివృద్ధిగానీ, ప్రజాస్వామ్య వ్యవస్థ మనుగడగానీ సాధ్యంకాని స్థితి యేర్పడింది. ఇది ప్రజాస్వామికోద్యమం. అత్యవసర నివారణలో ఒక భాగమైంది. బిర్లా పారిశ్రామిక సామ్రాజ్యంపై నమగ్రమైన దర్యాప్తు జరగాలనే డిమాండు దేశ పరిధిని పెరుగుతున్నది

ప్రజా ఆందోళన తొలి ఫలితం

గత పార్లమెంటుసమావేశాలలో బిర్లాకంపెనీ లైసెన్సులనివ్యయంలో పెద్దరభస జరిగింది. ప్రభుత్వం ఏదో లేక అప్రజాస్వామ్య వ్యవహారాన్ని దర్యాప్తు చేసేందుకు ముగ్గురు సభ్యులతో ఒక కమిషన్‌ను నియమించింది.

ఇది జరిగిన తరువాత ఆగస్టు మాసారంభంలో కాంగ్రెస్ పార్లమెంటరీపార్టీ కార్యదర్శి శ్రీ చంద్రశేఖర్ బిర్లా కంపెనీల వ్యవహారాలను గురించి ఐదారు వరకు వెలుగులోకొచ్చిన అనేకఅంశాలను పేర్కొంటూ ప్రధాని శ్రీమతి గాంధీకి ఒక సమీరాండం అందజేశారు. లైసెన్సులకు మాత్రమే పరిమితం అవకుండా సమగ్రమైన విచారణ జరిపించాలని ఆయన డిమాండు చేశారు.

బిర్లాల కలవరం

ఈ రగడ బిర్లాలను బాగా కలవరపెట్టినట్లే కన్పిస్తుంది.

వారి కంపెనీల ప్రధాన కార్యనిర్వహణాధికారి డి. సి. మాండలియా ఒక ప్రకటన చేశారు, దెయ్యాలు వేదాలు వల్లించాయన్నట్టు. గాంధీజీ దర్శకత్వం సిద్ధాంతాన్ని తన యజమానులకు అన్వయించుకొని. వారు కేవలం నిస్వార్థంగా, లక్షలాది షేర్ హోల్డర్ల ప్రయోజనాలనే రక్షిస్తున్నారని అడుగుపెట్టుకున్నారు. మా కంపెనీల విషయంలో కనుగొన్నలేవు లేవని వెలుగులోనే గుమ్మడికాయ దొంగలా బుకాలు తడుముకున్నారు. తమ కంపెనీల్లాంటి ప్రజా సంస్థలను అప్రతిష్ఠపాలు చేసేందుకే కొందరు నమ్మకద్రోహులు షేర్‌హోల్డర్ లే అనవిచేయుచున్నారు ప్రభుత్వం విడిచిన్న విపుల పన్నుల దారంవల్ల తమ కంపెనీలకు యింకా రావలసినంతగా లాభాలు రావడం లేదని, పాపం బాధపడ్డారట (బిర్లా కంపెనీల్లో యథార్థంగా అనలైన బాధపడ్డవారు సంఖ్య అతిస్వల్పమే బిర్లా బాధలు. బిర్లా డైరెక్టరూ అంటా బిర్లాలూ వారి ఆశ్రితులే) గొప్ప అన్యాయం జరిగిపోయినట్లు బాధపోయారు

ఒకవైపు యిలాంటి బుకాయింపులను తన పత్రికల్లో (బిర్లాకు సమవేశంలో పరిశ్రమతోపాటు అనేక గొలుసు పత్రికలు కూడా వున్నవి) ప్రచారం చేసుకుంటూనే బిర్లాలు ఓటి పక్షపాతం తయారైన కాంగ్రెస్‌వల్ల అంతగా ప్రయోజనంలేదుపుడనే దూరదృష్టితో స్వతంత్రపార్టీ లాంటి వాటికి పోషకులుగా ప్రయత్నాలు చేస్తున్నారు.

శ్రీ చంద్రశేఖర్ ప్రదానిగా శ్రీమతి గాంధీకి సమర్పించిన మెమొరాండంలో బిర్లాల ఆర్థిక యింద్ర జాలాల గురించి లెక్కలేనంత బోగట్టా యిచ్చారు.

తమ కంపెనీల మొత్తం లాభాలను తగ్గించి చూపేందుకు వీరు అవలంబిస్తున్న పద్ధతుల్లో ఒకటి, పూరా పేరాలేని వారిని ఉద్యోగాల్లో వున్నట్లు చూపడం. ఒక్కొక్కరు రెండేసి మూడేసి వుద్యోగాల్లో వున్నట్లు చూపడం. ఉదాహరణకు శ్రీ చంద్రశేఖర్ బిర్లా ఇండియా లిమిటెడ్ కంపెనీ ఉపదేశించారు.

ఈ కంపెనీ కలకత్తాలోనే నలభాదాగా శ్రీమతి మోహినీదేవిబిర్లానీ అని ఆమెపేరు కన్పించుతుంది. ఈమెకు నెలకొకం నెలకు రెండువేల రూపాయలు మాత్రం. అసలీ పేరుగల ఆడ వుందా, వుంటే ఆమె నిజంగానే అంత పెద్దజీతం పుచ్చుకోదగ్గంత కలకారిరా అనేది ఒక అనుమానం. బిర్లా జూట్ మాన్యుఫాక్చరింగ్ కంపెనీ అని ఒకటుంది, దాని మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ ఆర్. యస్. తాపీ అనే అయన. ఆయన పని ఏమీ యీనట్టు కనపడ్డు.

ఇలాంటి శ్రీమతులు ఆడదేవిలాబూ ఉపాదేవిసాబూ అనే మరో యిద్దరు మహిళలున్నారు. వీరిద్దరికీ జీతం ఉద్యోగాలుండటం విచిత్రం. బిర్లా లియం లిమిటెడ్ కంపెనీ మన్నర్లలోనూ. బిర్లాల జూట్ కంపెనీ మన్నర్లలో నూడా వీరి పేర్లు ప్రత్యక్షం. వీరిద్దరిలానే వీరిలత్తగారు ఉపాధ్యాయినూ అదే రెండు కంపెనీల్లో ఉద్యోగం.

శ్రీ యస్. పి. బచారియా అనే మరో మహాశయుడున్నాడు. ఈయన గాంధీలో బిర్లా సాంకేతిక సాంకేతిక విద్యాపీఠ. ఇతడి పేరు బిర్లా జూట్ మిల్స్ ఉద్యోగుల లిస్టులోవుంది. ఇతడి నెలజీతం రు. 2,500 వీరి బిరోబియం. జూట్ కంపెనీకి రెండింటికీ మేనేజింగ్ డైరెక్టరుగా వున్న యస్. కె. ఖన్నాయూ యీయన సమానుడు

నౌకా కంపెనీ కుంభకోణం

రత్నాకర్ షిప్పింగ్ కంపెనీ అనేది బిర్లాల మరోసంస్థ దీని వ్యవహారాలను సమగ్రమైన దర్యాప్తు జరిపితే; బయటికి ఓడల కంపెనీ కంటే దోపిడీకంకోణం బైటపడుతుందంటారు శ్రీ చంద్రశేఖర్.

ఈ కంపెనీ వ్యవహారాలను బట్టి ప్రభుత్వాలు ఏకకాలంలో దర్యాప్తు చేస్తున్నవని నౌకాయానశాఖ మంత్రి పార్లమెంటు వెల్లడించారు ఇండియా సీమ్ షిప్ కంపెనీ అనే మరో నౌకాయాన కంపెనీతో పోలిస్తే చేస్తూ కుదిరిన ఒప్పందాన్ని నిలిపివేయనని కూడా ఆయన చెప్పారు.

ఈ కంపెనీ మూలధనం కేవలం 20 లక్షల రూపాయలు. దీనికి ప్రభుత్వం 2 కోట్ల 35 లక్షల రూపాయల రుణం యిచ్చింది ఈ విషయం చెప్పింది కూడా ఆ మంత్రిగారే.

ఈ కంపెనీకి నౌకాయానంమీద వచ్చే ఆదాయం కంటే, విదేశీ మారకద్రవ్యంలో చేసే కుంభకోణాల ద్వారా లభించేదే హెచ్చు అని వినికిడి.

ఎయిర్ కండీషనర్ల సరఫరాలో గోల్ మాల్

బిర్లాలకు కలకత్తాలో ఎయిర్‌కండిషనర్లు తయారు చేసే ఒక కార్ఖానా వుంది. భారత ప్రభుత్వం 1965 ఏప్రిల్ మొదలు 1967 ఏప్రియల్ వరకు రెండు సంవత్సరాలపాటు వివిధ కార్యాలయాలకు అవసరమైన ఏయిర్ కండిషనర్లు సరఫరా చేసేందుకు కాంట్రాక్టు యిచ్చింది.

తీరా వాటిని అమర్చగా అది పట్టి దండుగ నమకని తేలింది. అన్ని కార్యాలయాలనుంచి ధారావాహికంగా ఫిర్యాదులు వచ్చాయి. ఈ సంవత్సరం జనవరిలో మళ్ళీ హెచ్చర్లు వెలిశారు. బిర్లా కంపెనీవారు అందరి కంటే తక్కువ కొటేషన్ యిచ్చారు. కేంద్ర సరఫరాల డైరెక్టరేట్ విధిలేక ఆ కొటేషన్‌ను తిరగ్గొట్టింది. ఇప్పుడు మళ్ళీ బిర్లా ఏజంటు ఆ గాలి అధికారుల మెడలవంచి, జరిగిన నిర్ణయాన్ని తిరగ దోడించాలని విశ్వప్రయత్నం చేస్తున్నారు.

కేంద్ర గూఢచారిశాఖ దాడులు : అగ్ని ప్రమాదాలు

ఈ సంవత్సరం జూన్‌లో కేంద్ర గూఢచారిశాఖ అధికారులు ఒక్కసారిగా బిర్లాగ్రూపు జోక్ మిల్లుల మీద దాడులుచేసి సోదాలు జరిపారు. వరిగ్గా యీ దాడులు జరుగుతుండగానే, అహ్మదాబాద్‌లో మంజూరీ మిల్స్‌కోనూ బొంబాయిలోని సౌదార్జీ కెమికల్స్ అనే సంస్థ గోదాములోనూ ఏక కాలంలో అగ్ని ప్రమాదాలు సంభవించాయి

ఈ అగ్నిప్రమాదాలు యాదృచ్ఛికమైనవని కాపోమో అనిపిస్తుంది వాటికి కేంద్ర గూఢచారిశాఖ దాడులకూ

(మిగతా 8వ కాలంలో)

లేఖలు

కృష్ణాజిల్లాలో నీటి సరఫరా జాప్యం

మహాశయా !

ఈ సంవత్సరం కృష్ణాజిల్లాలో వ్యవసాయదారుకు ఆకుమళ్ళ దగ్గరనుండియు నీటిసరఫరాలో జరిగిన జాప్యము: దాని కి సీ దుబ్బుడి వారు చెప్పిన సమాధానము. ఆకుసరిచుచున్న విధానములు చాల విచిత్రముగా వున్నవి.

సాధారణముగ వ్యవసాయదారులు కాల్వలు కట్టేసీయుటకు ముందు ఆకుమళ్ళు పోసికొనుట, కట్టిన కాల్వలు ఒకనెలలో నీటి చుట్టు తడుసుకొని వ్యవసాయములు ఆకుగుట సామాన్యవిషయము ఈ సంవత్సరము కృష్ణాజిల్లాలో మామూలు ప్రకారము ముందు ఆకుమళ్ళు పోసికొనుటవరకు సవ్యమే. తదుపరి ఆకుమళ్ళను, వ్యవసాయములకు నరా అయుటో నిమిత్తవలసిన కాల్వలు విడువక పోయినందున, జూన్ మొదటి వారములో రావలసిన కాల్వలు జూలై మొదటివారము తరవాత గాని రాక పోవుట వలనను, వచ్చిన కాల్వలు గూడ నిల్వకవెండనే ఎండిపోవుట వలన ఆకుమళ్ళు పూర్తిగా తడిసిపోవుట. లేత ఆకుమళ్ళకు నీరు లేకపోవుటలో బురుగులు గూడ ఒకనెల సుమారు వెనుక బడిపోయినవి. ఇంతలో వర్షములు పడుటతో ఎట్లో కష్టపడి వర్షాధారముతో వ్యవసాయ పనులు పూర్తియైనవి. అనగా జూలై మొదటివారంలో పూర్తికావలసిన వ్యవసాయపు పనులు ఆగస్టు ఇరవై తర్వాతగాని పూర్తికాలేదు.

విజయవాడలో వున్న దినపత్రికలు రేడియో వారు కృష్ణానది నీటి సుట్టుము ప్రకారం బారేజీ దగ్గర 12.5 అడుగులని ప్రకటించుచున్నారు. కాని కాల్వలలో నీటి పరిస్థితి యెట్లున్నదనగా గగనం కానంగా అన్నట్లున్నది.

విజయవాడనుంచి వచ్చే పులేరు అను కాల్వ గుడ్లవల్లేరు దగ్గర, పోలాజాకాల్వ, కృష్ణాబిక్కాల్వ, లక్ష్మీపురంకాల్వ అనిమూడు కాల్వలుగా చీలినది.

విజయవాడ నుంచి పోలాజా కాల్వనిడివి అరవై రెండు మైళ్ళు. గుడ్లవల్లేరు దగ్గర పులేటి నుండి చీలిన ఈ కాల్వకు గుడ్లవల్లేరు నుండి సుమారు పదిహేను మైళ్ళ దూరములో పిండిగడ్డ లాకు దానికి ఎది మైళ్ళు దిగువన జాడీనాడ లాకు, జాడీనాడ దగ్గర కాల్వ ఉన్నపేటలో కలియును. దీనిస్థానమెంటువారి లెక్కల ప్రకారం రీడింగులు యిస్తున్నదీ లోకమునకు తెలియకపోవుట రహస్యము కాని జూలైలో కాల్వనిడిచినప్పటినుండి ఇంతవరకు పోలాజామెయిన్ కాల్వనిండగలంలకు దిగువను మూడుమడుగులు మించి నీరులేదు. ఒక్కొక్కప్పుడు అంతకుకూడాతగ్గుచున్నది. కాల్వలలో నీరులేక, వర్షములు లేవు ఎండలు విపరీతముగా వున్నవి. నీటిలేక భూములన్నియు నీటిలో వారి పైర్లు దిన దినము క్షీణించుచున్నవి. ప్రభుత్వోద్యోగులు బాధ్యతతోనీటిని సరఫరా చేసే ఆచారము నానాటికి నన్నగిల్లుచున్నది. వారి కాల్వలయాలకు వెళ్ళినచో ప్రజా సేవయే మాద్యేయము. అను బోర్డు కనిపించుచుండును. నీటి సరఫరాలో జాప్యం గురించి ముఖాముఖిని చెప్పుకొంటిమి. పిటిషను, పెటిగ్రాములు యిచ్చితిమి. చివరకు ప్రభుత్వోద్యోగులను తీసుకొని వచ్చి లంక గ్రామములో ప్రతిసంవత్సరము ఎండు, ముంపులతోనైనా నిరంతరము బాధిత ప్రాంతములు చూపించితిమి. చూచి కడ కడ పడికి, వెంటనే విడుదలగలదని మాటయిచ్చిరి. అంతవరకు ఆగండిలో ఏమిచేశారో, అనగా ఏప్పటికపుడేనారా అన్నట్లు పరిశీలుడు హామీలాడానే యున్నాడు. కృష్ణానది సుట్టుము మాత్రం 12.5 అడుగులు.

ఒక ప్రక్క అధికోత్పత్తి అంటూ ఒక ప్రక్కన అధికముగా నీరు చలనగాక వుము ప్రదేశములకు నిడని లంకల్లో కౌలుకే రైతులు మరుగు మాకు తీరని నష్టము వహిస్తున్నదనగా కాల్వనీరిస్తుందని మా రైతులోకము గగ్గోలు పెట్టుచున్నది.

నందూరు సుబ్బారావు
కానూరు, పెదపులి పాలూరు,
కృష్ణా జిల్లా.

విద్యామంతి వింత ప్రకటనలు

మహాశయా !

ఆంధ్రప్రదేశ్ విద్యా మంత్రి పదవులు విద్యాశాఖలో ఒక ఉద్యోగికూడ తమవృత్తి కోల్పోలేదు. 10% కోత ఉపాధ్యాయులకు పడ్డదనగా శేషం ప్రకటనలు, 5.9-67న 'ఆంధ్ర పత్రిక'లో పత్రికా ప్రతినిధులకు సమావేశంగా యిచ్చిన నోట్ మెంట్లు పాఠకులకు విదితమే. వారి ప్రకటనలను పరిశీలించినచో ఉపాధ్యాయులకన్నపీడ తుచుచుగా మారి తమ పుట్టలు కోలపోవుట మారదు.

ఉపాధ్యాయ ప్రతినిధి వర్గం ముఖ్యమంత్రితో సంప్రదించిన సందర్భంలో విద్యామంత్రి తన క్రింద వాగ్దానాలను విస్మరించి తమకన్న విధానాన్ని అవలంబించడం వింతగా కన్పించడం సహజం. అసలు మంత్రుల వాగ్దానాలను విశ్వాసపుంటా అనే సందేహాన్ని కలిగిస్తున్నది పదవులంతి పత్రముల ఘోషణ

విశేషించి పాలనలో పనిలేనంటి పీ.ఎ.లు మిగుల్చుట వీరికాదని. విద్యార్థుల పోషణవిషయము బలవంతంచేయక, ఉపాధ్యాయులో సాధ్యమవుని ఉపాధ్యాయుని ప్రతిభాపాటవము పెంపుచేయాలని తమ ప్రకటనలో పేర్కొన్నారు పరిపాలకులే ఇట్టి అభిప్రాయాలు గుర్తియున్నపుడు ఉపాధ్యాయుల పోషణ పెంపుచేయక చేపేవుపి సవరీకృతము కాలేదా? అనే సందేహం ఎవరికైనా కల్గకపోదు.

కనుక విద్యామంత్రి గారంలో ప్రకటించిన వాగ్దానాలను దృష్టిలో పుంచుకొని ఒక నిర్దిష్ట తీర్మానానికి రావడం ఎంతైనా అవసరం. వారి వాగ్దానాలు అమలుకు రానిచో ఉపాధ్యాయులోకం ఆందోళనచేయక ప్రమాదం వుంది. విద్యాశాఖోద్యోగులను పాలకులే బలవంతంగా రిక్తుల్నిచ్చేటి దర్శనమాని, దానిపాలుల పురోభివృద్ధికి భంగం కల్గించకుండా, విద్యాశాఖలో 10% కోతను ఉపసంహరించుగాని సదరు కోతను యితర మార్గాల్లో కర్తీచేయుటకు సత్వరకర్యక్రమ చేపట్టాలని విజ్ఞప్తి జేస్తున్నాను.

డి. ఈశ్వరయ్య,
ఉపాధ్యక్షుడు,
రాయచోటి సమితి ఉపాధ్యాయ సంఘం
కడపజిల్లా, గొట్టిపీడు.

(8 వకాలం తరువాయి)

మధ్య ఏ మైనా సంబంధం వుండేమో దర్యాప్తు జరిపించితేకాని తేలదంటారు శ్రీ చంద్రశేఖర్.

బీహార్‌ను కరువువాత పడేసిన బిర్లాలు

ఒక రకంగాచూస్తే బీహార్ కరువుకు ప్రధానమైన పరోక్ష కారణం బిర్లాల లాభతృష్ణే అని పిస్తుంది

సోనా వ్యారేజ్ అనేది బీహార్‌లో అత్యంత కీలకమైన నీటి పారుదల ప్రాజెక్టు. ఈ వ్యారేజికి గేటు నిర్మించాల్సి వచ్చింది.

'టెక్స్‌మాకో' అనే బిర్లా సంస్థకు యీ పని కంట్రాక్టు యిచ్చారు. నిజానికి యీ కంపెనీ వారు చెంతరన్న పెద్దలేమీ. అయితేనేం వచ్చినచోటు మనవాడైనప్పుడు. టెక్స్‌మాకో కంపెనీ పెండర్ యిచ్చింది. ఇది పూర్వమంతా బిర్లాల యింజనీరింగ్ సంస్థ. మూడ్రాల టెండర్ వదిలిపోయిన దరిమిలా యిది ప్రభుత్వాధీన సంస్థ. మంచి పేరు ప్రతిష్ఠలు. అర్హతగల సమర్థతతో పని చేస్తున్న సంస్థ.

టెక్స్‌మాకో కంపెనీ యీ గేట్ల నిర్మాణానికి 2½ లక్షల రూపాయల విదేశీమారకం మాత్రం కావాలని అడిగింది. బిర్లా టెక్స్‌మాకో రు.40 లక్షలు కావాలంది. అయినా టెండరు బిర్లాలకే దక్కింది.

గేట్ల నిర్మాణం జరక్కుండానే రెండేళ్ళ కాలం గడిచిపోయింది. జూన్ నుంచి వేలరకం ఉక్కు దిగుమతి చేసుకోవడానికి తమకు లైసెన్స్ యివ్వనందువల్ల పని జరగలేదని టెక్స్‌మాకో వాదించింది.

గత సంవత్సరం కేంద్ర జల విద్యుత్ శాఖల కమిషన్ ఒకటి యీ వ్యవహారాన్ని పరిశీలించి. అసలీగేట్లనిర్మాణానికి టెక్స్‌మాకో చెప్పిన జపాన్ ఉక్కు అనవసరం బొత్తిగాలేదని తేల్చింది.

ప్రభుత్వ వర్గాల్లో ప్రాబల్యం

ప్రభుత్వ యంత్రాంగాన్ని శోధించగా నేందుకూ, దానిమీద తమ ప్రభావాన్ని కట్టుదిట్టం చేసుకొని తమ అవసరాన్ని తీర్చుకునేందుకూ, ప్రయివేటురంగ పరిశ్రమల మనదేశంలో ఒక సుడి తోపాటుం కలిపెట్టాయి. అదేమంటే రిటైరైన పెద్దపెద్ద ఐ. సి. యస్. ఐ. ఎ. ఎస్, అధికారులకు తమ కంపెనీల్లో భారీ ఉద్యోగాలిచ్చి పెట్టుకోవడం లేదా మరో పద్ధతి ప్రభుత్వం లో కీలకస్థానాల్లోవున్న అధికారుల కొడుకులో, అల్లుళ్ళో, వాళ్ళకు ప్రత్యేక ఉద్యోగార్హతలన్నా లేకపోయినా కంపెనీల్లో పెద్ద జీతాలిచ్చి పెట్టుకోవడం. వీళ్ళ ద్వారా ప్రభుత్వ నిర్ణయాలు ఎప్పటికప్పుడు యజమానులకు చేరుతుంటాయి. లైసెన్సులు, కంట్రాక్టులు రాబట్టుకోవడం వారా తేలికవుతుంది

ఈ కళలో గూడా బిర్లాలు ఘటికులే

క్రిపాల్‌సింగ్ అనే యిలాంటి ఓ పెద్ద ఆసామిని యీ మధ్యనే బిర్లా వదిలేశారు. ఇతనిది ఈ సంవత్సరం జనవరి దాకా రైల్వే బోర్డు చైర్మన్‌గా పని చేశాడు. సాధారణంగా ప్రభుత్వోద్యోగి ఎవరు రిటైరైన రెండు సంవత్సరాలు దాకా పరిశ్రమల ఉద్యోగంలో చేరకూడదనే నిబంధన వుంది. బిర్లాలు కేంద్రంలో తమ పలుకుబడిని ప్రయోగించి, ఈ క్రిపాల్‌సింగ్ మహాశయుణ్ణి మినహాయింపు సంపాదించారు. తమ కూటమిలో చేర్చుకున్నారు. రోజు వారీ చైర్మన్ అంటబీరాను చిక్కాక ఇక రైల్వేల్లో బిర్లాలు అడ్డేయి.

బిర్లాల నేరలో యిలాంటి ఎంతో ఎంతో కిన్నెయ ప్రదర్శకశేఖర్ యిలాంటి బ్రాహ్మణ్ణి ఓ గారికన్నగా తమ పెట్రోలింగులో పేర్కొన్నారు.

మనదేశ ఆర్థిక, రాజకీయ వ్యవస్థమీద గుత్తపెట్టుబడిదారీ సంస్థల ప్రాబల్యానికి బిర్లాల వ్యవహారం ఒక నిదర్శనం ఉదాహరణ.

మనదేశ ఆర్థిక వ్యవస్థపైన గుత్తపెట్టుబడుల దృతరాష్ట్ర కౌగిలి వదిలించుకోగలిగి నప్పుడే మనదేశంలో ప్రజాస్వామ్య వ్యవస్థను యేమైనా రక్షించగలుగుతుంది.

ఇది ఈనాడు మనదేశ ప్రజాస్వామ్యోద్యమం ముందున్న కీలక కర్తవ్యం

—టి యల్ నరసింహారావు

భాషా సమస్యపై ఐక్య విధానం

తమిళ విద్యార్థులకు రాష్ట్రమంత్రి హితవు

మద్రాసు, సెప్టెంబరు 11

భాషా సమస్యపైన తమిళనాడు విద్యార్థులు ఐక్య విధానాన్ని చేపట్టాలని రాష్ట్ర న్యాయశాఖ మంత్రి శ్రీ యస్ మాధవన్ నేడు తెలియజేశారు.

విద్యార్థులు తమ కోర్కెలను ఐక్యంగా ముందుకు తీసుకువస్తేనే, వారి ప్రయోజనాలు కాపాడబడతాయని మాధవన్ నేడు పత్రికలవారితో చెప్పారు.

తమిళనాడు విద్యార్థుల హిందీ వ్యతిరేక ఆందోళన నమితికి వ్యతిరేకంగా, జాతీయ విద్యార్థుల తమిళ అధ్యుదయ సంఘం సర్వవిద్యాలయాలతోనూ అన్ని స్థాయిలలోను తమిళాన్ని ప్రభుత్వభాషగా స్వీకరించాలని, చేసినతీర్మానాన్ని పేర్కొని మాధవన్ పైవిధంగా తెలియజేశారు. విద్యార్థి సంఘాల మధ్య భాషా సమస్యపట్ల, ఇతర కోర్కెలపట్ల వివాదం ఏర్పడితే, తమిళులకే అన్యాయం జరుగుతుందని కూడా ఆయన చెప్పారు. తమిళులపై హిందీని రుద్దాలని వాదించే వారికి అట్టి వివాదం సహాయకారి కాగలదని కూడా ఆయన అన్నారు.

మదురైలో విద్యార్థులచే 'హిందీ' చిత్రం ప్రదర్శన బంద్

మదురై, సెప్టెంబరు 11

మదురై వైద్య కళాశాల విద్యార్థులు గత శుక్రవారం స్థానిక థియేటర్‌లో హిందీ సినిమా

రేడియో

గురువారం – సెప్టెంబరు 14
శక 1889 భాద్రపద 23

విజయవాడ

357.1 మీ. (840 కిలోసై.)

ఉదయం: 6.00 పండెమాతరం. సుప్రభాతం. ప్రసారవిశేషాలు: 6.10 భక్తిరంజని; 6.40 ఆం. వా: 6.45 సూక్తిముక్తావళి; 6.50 జయధరలు; 6.55 విరామ సంగీతం; 7.00 తె. వా: 7.15 ఎమ్. లక్ష్మీనరసింహశాస్త్రి - గాత్రం; 7.30 హైదరాబాద్ వలె. 7.45 సంగీత శకలం; 8.00 ఆం. వా: 8.15 హిం. వా: 8.30 షేక్ సుభాన్ సాహెబ్ - క్లారినెట్; 9.00 ప్రసార సమాప్తి.

మధ్యాహ్నం: 11.45 అన్నదాత పైర్నిపుణి పాఠశాలలకు; 12.05 ప్రసార సమాప్తి.

12.30 కార్మికుల కార్యక్రమం 1.00 ఎమ్. లక్ష్మీనరసింహశాస్త్రి - గాత్రం; 1.30 ఆం. వా: 1.40 హి. వా: 1.50 తె. వా: 2.00 వాతావరణ సూచన; ప్రసారసమాప్తి.

సాయంత్రం 6.30 స్థానిక ప్రకటనలు; 6.35 హైదరాబాద్ రిలే: 6.00 ఆం. వా: 6.05 ప్రాం వా: 6.15 వాద్యబృందం; 6.25 ఎక్కటెంపటమను; 6.30 పంట సీమలు; 7.00 తె. వా: 7.15 వెలుగుబాట; 7.30 క్రాంతి పథం; 7.45 హైదరాబాద్ రిలే; 8.30 న్యూస్ రీల్; 8.40 చిత్ర తరంగిణి; 9.00 ఆం. వా: 9.15 ఢిల్లి నుండి రిలే; 9.30 అఖిల భారత రూపక కార్యక్రమం; 10.00 షేక్ సుభాన్ సాహెబ్ - క్లారినెట్; 10.30 అం. వా: 10.35 జన గణ మన - ప్రసార సమాప్తి.

హైదరాబాద్ - (ఎ)

405.4 మీ. (740 కిలోసై.)

ఉదయం: 6.00 పండెమాతరం. సుంగళ ధ్వని. కార్యక్రమ వివరణ: 6.10 భక్తి రంజని; 6.40 ఆం. వా: 6.45 సూక్తి ముక్తావళి; 6.50 వాద్య గోష్ఠి: 7.00 తె. వా: 7.15 వి. రిలే: 7.30 సంస్కృత వార్తలు; 7.45 సుగం సంగీత్; 8.00 ఆం. వా: 8.15 హిం. వా: 8.30 వి. రిలే: 9.00 సమాప్తి.

మధ్యాహ్నం: 11.45 అన్నదాత పైర్నిపుణి పాఠశాలలకు; 12.05 ప్రసార సమాప్తి.

12.30 కార్మికుల కార్యక్రమం: 1.00 పాకాల సావిత్రిదేవి: గాత్రం: 1.30 ఆం. వా: 1.40 చిత్రసీమ; 1.50 తె. వా: 2.00 వాతావరణ సూచన - పాకాల సావిత్రిదేవి: గాత్రం; 2.30 ప్రసార సమాప్తి.

సాయంత్రం: 6.30 స్థానిక ప్రకటనలు; 6.35 గ్రామలక్ష్మి. 6.50 బాల వి హో ల్; 6.00 ఆం. వా: 6.05 ప్రాం. వా: 6.15 ప్రాం. వా - ఉర్దూ: (హైదరాబాద్ - కడపలకు మాత్రమే); 6.25 ముఖ్యప్రకటనలు; 6.30 వ్యావసాయిక విషయాలు; 7.00 తె. వా: 7.15 వెలుగుబాట; 7.30 క్రాంతిపథం; 7.45 రాగం, తానం, పల్లవి; 8.30 న్యూస్ రీల్; 8.40 లలిత సంగీతం; 9.00 ఆం. వా 9.15 ఫిల్మ్ సంగీతాలు. 9.30 వి. రిలే; 10.30 ఆం. వా: 10.35 హిం. వా: 10.40 జన గణ మన - ప్రసార సమాప్తి.

కడప

333.3 మీ. (900 కిలో సై)

పా॥ 5.30 నుండి రా॥ 10.40 వరకు

శనివారములు మాత్రం

పా॥ 5.30 నుండి రా॥ 11.10 వరకు

విశాఖపట్నం

322.6 మీ. (930 కిలో సై.)

పా॥ 5.30 నుండి రా॥ 10 40 వరకు

హైదరాబాద్ - (బి)

283 మీ (1060 కిలో సై.)

మధ్యాహ్నం: 2.00 శంకరరావు: వేణువు 2.10ఉ. వా: 2.20 బంగారి పాటలు; 2.30 ప్రాథమిక పాఠశాలకు (ఉర్దూ). 2.50 సుగం సంగీత్; 3.00 ప్రసార సమాప్తి.

రాత్రి: 8.00 హిందీ ప్రసంగం; 8.15 చిత్రగీత్ సే; 8.45 నగరవాణి; 9.00 సుమధుర సంగీత్; 9.10 ఉ. వా: 9.30 ఉర్దూలో కార్యక్రమము: 10.00 జన గణ మన - ప్రసార సమాప్తి.

కేంద్ర ప్రభుత్వ వర్తకాల నన్నింటిని హిందీలోకి ఇతర ప్రాంతీయ భాషలలోకి తర్జుమాచేసి కార్యక్రమం ఉదయం సాయంత్రము వినిపిస్తున్నట్లు కేంద్ర వ్యాపారమంత్రి గోవింద మేనన్ అన్నారు.

అదనపు భూమిశిస్తు వసూలు రేకాందోళనను తోడ్పడండి

నెల్లూరుజిల్లా కందుకూరు తాలూకారైతుసంఘం పిలుపు

కందుకూరు, సెప్టెంబరు 10

రాష్ట్ర ప్రభుత్వం తలపెట్టిన అనక శిస్తు పెంపుకు వ్యతిరేకంగా పోరాడ వలసినదిగా కందుకూరు తాలూకా రైతుసంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ కె. నవతారెడ్డి విజ్ఞప్తి చేశారు.

ఆయన తన ప్రకటనలో యింకా యిలా తెలిపారు.

ఇరవై సంవత్సరాల అధికారం చేలాయించి రైతులకు తగిన సౌకర్యాలను కలిగించడంలో విఫలమైనా తరతరాలు రైతులపై అదనపు పన్నుల భారాన్ని మోపడం గురించి గుడ్డిదైనా దానాను తగ్గదన్నట్లు కాంగ్రెస్ ప్రభుత్వం అలవాటుగా మారింది.

ఇరవై సంవత్సరాలలో కాంగ్రెస్ చేయలేని పని బీహార్ ప్రభుత్వం నాలుగు నెలలలో భూమిశిస్తు రద్దుచేసింది. పురిగొన్ని రాష్ట్ర ప్రభుత్వాలు ఆలోచిస్తున్నాయి ఒక పక్షపు మొత్తం భూమిశిస్తును రద్దుచేస్తుంటే ఆంధ్ర ప్రభుత్వం అదనపు భూమిశిస్తును విధించబోతున్నది. ఇప్పటున్న భూమిశిస్తును రద్దుచేసి అదాయాన్నిబట్టి పన్ను వసూలు చేయమని రైతుసంఘాలు ఎప్పటినుంచో ఆందోళన చేస్తున్నాయి. ఇలాంటి నిర్మాణాత్మకమైన సూచనను యీ రోజు పద్నాలుగవ రైతులను చిన్న ఉత్పాగస్తులను వ్యవసాయ కార్మిక తదితరులను ఎట్టి వాదించి, కడపు రాకిని తొలగించవలసి. నాగార్జునసాగర్ ప్రాజెక్టు నీరు మొదటిసారి నెల్లూరుజిల్లాకు యివ్వనుని కోరిన దబ్బు లేదని, అందుకని శిస్తుపెంచాల్సి వచ్చిందని ప్రభుత్వం చెప్పుకొస్తున్నది. ఇది పట్టిబూటకమని నిరూపించడమేగాక అనేక ప్రత్యామ్నాయ మార్గాలను ప్రతిపక్షాలు సూచిస్తున్నాయి.

మన రాష్ట్రంలో యిరువక్కలా వున్న ఎంపి కాంగ్రెస్ ప్రభుత్వాలు మద్యప్రదేశ్ లో మొదలగు ప్రభుత్వాలు మద్యనిషేధాన్ని తొలగించి రాబడిని పెంచుకున్నాయి. తనకు చేతగాక పోయినా ప్రక్కవాడిని చూసి నేర్చుకొనే ఇంగిత జ్ఞానం లోపించింది.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి అసెంబ్లీలో తనకున్న మెజారిటీని చూచుకొని రైతులపై అదనపు పన్నుల భారాన్ని మోపుటకు కుట్ర ఎన్నుతుంది. ఈ ప్రభుత్వానికి దాని విధానాలకు వ్యతిరేకంగా విస్తృతమైన నిరవధిక పోరాటాన్ని సాగించవలసినదిగా ప్రజలకు ప్రతిపక్ష పార్టీలు విజ్ఞప్తి చేస్తున్నాయి. గనుక అదనపు భూమిశిస్తు వసూలుకి నిరసనగా సెప్టెంబరు 11 నుండి 18 వ తేదీ వరకు తాలూకా రెవెన్యూ కార్యాలయాల ముందు, గ్రామ చావిళ్ళ ముందు గతములో భూమిశిస్తు వ్యతిరేక సత్యాగ్రహములో పాల్గొన్నట్లు గానే యీనాడు రైతాంగం ఆందోళనలో పాల్గొనవలసిందిగా తాలూకా రైతుసంఘము కోరుతున్నది.

అయ్యప్పరాజు పాలెం బంజరు సాగుదార్ల ఇక్కట్లు

వెంటనే పట్టాలు మంజూరు చేయాలని తాలూకావ్యవసాయకార్మిక సంఘండిమాండ్

కందుకూరు, సెప్టెంబరు 10,

నెల్లూరుజిల్లా కందుకూరు తాలూకా అయ్యప్పరాజు పాలెం బంజరు సాగుదార్లు విపరీతమైన యిబ్బందులకు గురిచేయబడుతున్నారనీ, వారికి వెంటనే పట్టాలు యిచ్చి మూన్యాముల వత్తిడిలు, దౌర్జన్యాలనుండి వారిని రక్షించవలసిందిగా కోరుతూ, కందుకూరు తాలూకా కమ్యూనిస్టు సమితి కార్యవర్గ సభ్యులు శ్రీ కె. నవతారెడ్డి విజ్ఞప్తి చేశారు.

ఆయన తన విజ్ఞప్తిలో యింకా యీ విధంగా తెలియ జేశారు.

"గవర్నమెంటువారు ఇప్పటికి సుమారు నాలుగైదు సంవత్సరములక్రితం సుమారు 60, 70 ఎకరములు బంజరు భూమిని అయ్యప్పరాజుపాలెంలో 30 వ్యవసాయ కార్మిక కుటుంబాలకు గాను అనుమతి ఇచ్చినారు. పై భూమిని వ్యవసాయ కార్మికులు సాగుచేసుకొనుచుండగా లోగా అనేక ఇబ్బందులు వచ్చి అ భూములలోనివంట కార్మికులకు దక్కకుండా చేయబడుతున్నది. ఈ సంవత్సరము అనగా 1967 వ సంవత్సరము గవర్నమెంటు తరపున అమ్మబడ్డది. వారికి (వ్యవసాయకార్మికులకు) నష్టపరచిరోయారు. ఈ సంవత్సరము జొన్న పైరు వెసినారు. అందులో 10 ఎకరముల భూమి (1) గుట్టపల్లి వెంకటయ్యయ్య (2) గుట్టపల్లి వెంకటేశ్వర్లు, (3) పంచాయితీ బోర్డువారికి అని దెబుట గంగవరపు నరసింహం - లు, భూస్వాములు వడ్డీ వ్యాపారస్తులు కూడా (1) గడ్డం నరసయ్య (2) గడ్డం వెంకటనరసయ్య అను హరిజనులకు పై 10 ఎకరముల బంజరు భూమి దక్కకుండా చేయవలయునని కావలి మున్సిఫ్ కోర్టులో అప్పీలు చేసి పై వ్యవసాయ కార్మికులను కోర్టు చుట్టూ త్రిప్పి నానాయిబ్బందులు పెట్టుచున్నారు. అప్పీలు మెంటు చట్ట ప్రకారము కోర్టువారు కమిటీ వారైన వ్యవసాయ కార్మికులకు పట్టాలను యిచ్చి వారిని భూస్వాముల వత్తిడి, హెచ్చరికలనుండి తప్పించమని తాలూకా వ్యవసాయ కార్మిక సంఘము కోరుచున్నది."

కొత్తగూడెంలో విద్యుదాఘాతంవల్ల ఒకరి మరణం

కొత్తగూడెం, సెప్టెంబరు 11

ఈనెల 4 తేదీరాత్రి సుమారు 2.3 గంటల సమయంలో కొత్తగూడెంలోనికి, 5 ఇంకలయి వద్ద దాదాపు 24 సంవత్సరములు వయస్సు గల ఒక గుర్తుతెలియని వ్యక్తి అద్భుత యున్నటువంటి ట్రాన్సఫార్ విద్యుత్ఘాతం వల్ల వెంటనే మరణించాడు.

బహుశా రాని తీగల దొంగతనం చేయబోయి యుండవచ్చునని, అయితే యిన్నిసార్లు మరణించి యుండవచ్చని యిక్కడి ప్రజలు భావించుచున్నారు.

కాళ్ళకూరుగ్రామ పంచాయతీరోడ్లలో సర్పంచ్ సంభకోణం

ఏలూరు, సెప్టెంబరు 2

పశ్చిమగోదావరిజిల్లా ఏలూరు తాలూకా కాళ్ళకూరు గ్రామ సర్పంచ్ శ్రీ దండు సత్యనారాయణరాజు పంచాయితీలోని రోడ్లు వేయుటలో, బాలా కుంభకోణం చేస్తున్నారని గ్రామస్థులు తెలియజేశారు. శ్రీ గాదిరాజు కృష్ణంరాజు, శ్రీ పెమ్మెత్త జగ్గరాజు పై అధికారులకు తెలియజేసారు. గ్రామస్థులు ఇచ్చిన ఆధారాలతో పరిషత్ సూపర్ వైజర్, శ్రీ సి.విరభద్రయ్య శ్రీ, సమితి సూపర్ వైజర్, శ్రీ దీక్షితులవద్ద పంచాయితీ ప్రెసిడెంటు వేస్తున్న రోడ్ల నిర్మాణాన్ని నిలుపుదల చేసినారు.

గ్రామంలో మట్టిరోడ్లు వేయుటలో గూడా ప్రక్కన నైదుకాల్వలు త్రవ్వి ఆ మట్టిని రోడ్లపైనవేసి, మట్టివేసినట్లుగా అప్రూవల్ కి పంచాయితీలో తీర్మానాన్నివ్రవేశపెట్టారు. దానిని పంచాయితీ మెంబర్లు వ్యతిరేకించినారు. నైదుకాల్వలకు ప్రత్యేకంగా 3 వందల యార్డు, ఇచ్చు అయినట్లుగా అప్రూవల్ కి పంచాయితీలో తీర్మానాన్ని ప

కేంద్ర ఉద్యోగుల కొత్త డి.ఏ. వివరాలు

న్యూఢిల్లీ సెప్టెంబరు 11

గజేంద్రగాడ్గర్ వేతనసంఘం సిఫార్సుల మేరకు కేంద్ర ప్రభుత్వోద్యోగులకు 1967 ఫిబ్రవరి 1 నుండి, 1967 జూన్ 1 నుండి యీ క్రింది విధంగా కరువు భత్యం పెంచడానికి భారత ప్రభుత్వం నిర్ణయించింది

నెలసరి వేతనం	ప్రస్తుతం యిస్తున్న కరువు భత్యం	నెలసరి కరువుభత్యం 1967 ఫిబ్రవరి 1 నుండి	1967 జూన్ 1 నుండి
రు. 110/= లోపు	రు. 47	రు. 53	రు. 59
రు. 110 పైన 150 లోపు	70	77	84
రు. 150 పైన రు. 210 లోపు	90	98	106
రు. 210 పైన రు. 400 లోపు	110	119	128
రు. 400 పైన రు. 441 వరకు	120	130	140

1967 ఫిబ్రవరి 1 నుండి 1967 ఆగస్టు 31 వరకు కరువుభత్యం పెంపకం వలితంగా యివ్వవలసిన బకాయి మొత్తాన్ని 1968 మార్చి 31 వరకు ప్రావిడెంటుకు డిపాజిట్ చేస్తారు.

వార్షికీకరణ యివ్వబడిన రేట్లు ప్రకారం కరువుభత్యం నగదురూపంలో 1967 సెప్టెంబరు 1 నుండి యివ్వబడుతుంది.

కనిష్ఠ వేతనం రు. 110/-లు లోపు సంపాదించే గ్రూపు వారికి ప్రస్తుతం యివ్వబడుతున్న రు. 47/- లు కాక, అదనంగా రు. 12/-లు పెంచుకుంటే, ఎక్కువ వేతనం రు. 400/- అంతకుపైన రు 441 వరకు సంపాదించేవారికి ప్రస్తుతం యివ్వబడుతున్న కరువు భత్యం రు. 120/-లు కాకుండా దానికి రు. 20/- లు అదనంగా కలుపబడతాయి.

ప్రభుత్వానికి, ప్రభుత్వోద్యోగుల సంయుక్త కార్యాచరణ సమితి మధ్యవున్న అభిప్రాయాలు అనుసరించగానే పైప్రకటన చేయబడింది. ఇదే సమస్యపై యీ నేల జరగవలసిన సమ్మెను పై అభిప్రాయ దృష్ట్యా సంయుక్త కార్యాచరణ సమితి ఉపసంహరించుకుంది

బోధనా భాషగా ప్రాంతీయ భాషలు

విశ్వవిద్యాలయ వైస్‌ఛాన్సలర్ల సమావేశంలో స్థూలంగా ఆమోదం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 11

ప్రాంతీయ భాషలను బోధనా భాషలుగా చేస్తున్నందుకు నేడిక్కడ జరిగిన వివిధ విశ్వవిద్యాలయాల వైస్ ఛాన్సలర్ల సమావేశం స్థూలంగా తన అంగీకారాన్ని తెలియజేసింది. కాని, అట్టి మార్పును ప్రవేశపెట్టడంలో మొదటగా ప్రవర్తించాలని కూడా తెలియజేసింది.

ప్రాంతీయ భాషలను బోధనా భాషలుగా ప్రవేశపెట్టడంలో బాటు, ప్రతి విద్యార్థి ఇంగ్లీషు, హిందీలలో పుస్తకాలు చదవడం, వ్యాసాలను అవగాహన చేసుకోగలిగి వుండడం అవసరమని అవగాహన ఏర్పడిందని కేంద్ర విద్యాశాఖ కార్యదర్శి శ్రీ కృపాల్ అధ్యక్షోపన్యాసంలో తెలియజేశారు.

బోర్డు గ్రాడ్యుయేట్, పరిశోధక దశలలోను, వైద్యం, న్యాయశాస్త్రంలాంటి వృత్తి విద్యల విషయంలోను బోధనా భాషగా ఇంగ్లీషును కొనసాగించాలని కొంతమంది వైస్ ఛాన్సలర్లు చెప్పినట్లు తెలుస్తోంది.

విశ్వవిద్యాలయాలలో బోధనా భాషలుగా ప్రాంతీయ భాషలను ప్రవేశపెట్టేటప్పుడు వైస్ ఛాన్సలర్లను సంప్రతిస్తానని హామీ యివ్వడంతో వారు సంతృప్తి ప్రకటించారు.

పాఠశాల స్థాయిలో త్రిభాషా ఫార్ములాను రాష్ట్రాలు ప్రభుత్వాలు తీవ్రంగా అమలు జరపవలసిన్న ప్రాంతీయ భాషలను బోధనా భాషగా ప్రవేశపెట్టడాన్ని వైస్ ఛాన్సలర్లు సమర్థించారు

వాషింగ్టన్‌లో మురార్జీ భిక్షాటన ప్రారంభం

తొలుత ప్రపంచ బ్యాంకు అధ్యక్షునికి నివేదన

వాషింగ్టన్, సెప్టెంబరు 11

కేంద్ర ఆర్థికమంత్రి శ్రీ మొరార్జీదేశాయ్ నేడిక్కడ ప్రపంచబ్యాంకు అధ్యక్షులు జార్జ్ వుడ్స్‌తో చర్చలు ప్రారంభించారు

శ్రీ మొరార్జీ భారతదేశ ఆర్థిక పరిస్థితిని జార్జ్ వుడ్స్‌కు వివరించారు. దేశంలో ప్రారంభమైన ఆర్థిక తిరోగమనాన్ని నివారించడానికి భారత ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలను ఆయన ప్రపంచబ్యాంకు అధ్యక్షునికి వివరించారు.

మురార్జీ అమలుపరుస్తున్న చర్యల ఫలితంగా కొత్త ఆర్థిక సహాయ ఒప్పందాలేవీ జరగబోవని ప్రపంచ బ్యాంకు ప్రతినిధి ప్రకటించారు.

మురార్జీ నేడు అమెరికా విదేశాంగ మంత్రి డీన్ రస్క్‌తో కూడా చర్చలు జరపనున్నారు.

డీన్ రస్క్‌తో వేశాయి చర్చ

వాషింగ్టన్, సెప్టెంబరు 11

భారత ఉపప్రధాని, ఆర్థిక మంత్రి శ్రీ మొరార్జీ దేశాయ్ నేడిక్కడి అమెరికా విదేశాంగ కార్యదర్శి డీన్ రస్క్‌తో కలుసుకొని 70 నిమిషాలపాటు చర్చలు జరిపారు.

సమావేశానంతరం తాను పలువిషయాలపై చర్చించినట్లు మాత్రం తప్పక అయితే వర్తమానం అంతర్జాతీయంగా పరిస్థితి సరిగా తెలియదని తెలిపారు. అంతకు పూర్వం శ్రీ దేశాయ్ ప్రపంచబ్యాంకు సంస్థ అధ్యక్షులు జార్జ్ డబ్ల్యు బాల్‌తో సమావేశమయ్యారు.

రస్క్‌తో సమావేశానంతరం అయన జార్జ్ డబ్ల్యు. బాంప్ఫీ ప్రెస్ అసోసియేషన్ సభ్యులతో చర్చిస్తారు మరుసటి రోజున జాన్సన్‌ను కలుసుకొనే ముందు అంతర్జాతీయ ద్రవ్యనిధి డైరెక్టరును, ఆర్థిక కార్యదర్శిని కలుసుకుంటారు.

ఇదిలావుండగా భారత రూపాయి అధికార విలువతగ్గింపును రక్షణకార్యదర్శి మెక్నమారా ఖండించినట్లు సమాచారంగాను న్యూయార్క్ టైమ్స్ తెలిపింది.

చిన్నకార్ల పథకంపై అక్టోబరులో ప్రభుత్వ నిర్ణయం

పారిశ్రామిక మంత్రి వెల్లడి

న్యూఢిల్లీ, సెప్టెంబరు 12

చిన్నకార్ల పథకం విషయమై అక్టోబరులో ప్రభుత్వం తుది నిర్ణయం తీసుకోనున్నది

కేంద్ర పారిశ్రామిక మంత్రి శ్రీ ఎక్కిలీర్ అలీ అహమ్మద్ నెలరోజులపాటు విదేశ పర్యటనకు బయలుదేరుతూ విలేకరులతో మాట్లాడుతూ ఈ విషయంపై తెలిపారు.

విదేశాలకు, ప్రయాణీకుల పారిశ్రామిక వేత్తలకు ప్రభుత్వం పంపిన ప్రశ్నావళికి సమాధానం కొరకు ప్రభుత్వం ఎదురు చూస్తున్నదని. కాని తిరిగి వచ్చిన అనంతరం ఇవి పరిశీలించబడుతుందని చెప్పారు.

ఈ సర్వేలలో ఈ విషయం తర్చించే అవకాశమున్నదా అని విలేకరులడిగిన ప్రశ్నకు అయన జవాబిస్తూ ఎవరయినా ఆ ప్రశ్న ను లేవనెత్తితే చర్చించవచ్చునని అయినప్పటికీ కాని తిరిగి వచ్చిన అనంతరమే నిర్ణయంగైకొన బడుతుందన్నారు

అమెరికా నుండి 10 లక్షల టన్నుల గోధుమ

దిగుమతికి ఒప్పందం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 12

10 లక్షల టన్నుల గోధుమలను కొన్నవెంటనే అమెరికా భారతదేశానికి సరఫరా చేయటానికి సంతకాలయి కుదిరిన ఒప్పందంపై నేడిక్కడ సంతకాలు జరిగాయి

పి.ఎల్ 480 పథకం క్రింద ఈ ఒప్పందం కుదిరింది. ఈ ఒప్పందం ప్రకారం 70 వేల టన్నుల ధాన్యాలాన్ని 30 వేల డేక్సు పత్తిని కూడా భారతదేశం దిగుమతి చేసుకోవలసి వుంటుంది

ఈ ఒప్పందం క్రింద ఆహార ధాన్యాలు సరఫరా నవంబరు మాసంలోగా ని ప్రారంభం కాగ.

అమెరికా ప్రభుత్వం తరఫున, భారత దేశంలోని అమెరికా రాయబారి ఫ్రెడ్‌హాల్స్ భారత ప్రభుత్వం తరఫున, కేంద్ర ఆర్థిక మంత్రిత్వశాఖ కార్యదర్శి శ్రీ గోవిందనారాయణ్ సంతకాలు చేశారు

ఈ ఒప్పందం ప్రకారం ఈ ఎగుమతి అమెరికా భారత దేశానికి సరఫరా చేసే ఆహార ధాన్యాల మొత్తం 61 లక్షల టన్నులకు చేరింది.

వీటి కిమ్మతు 61 కోటి డాలర్లుగా అంచనా వేయబడింది.

1970 71 నాటికి దేశం ఆహార ధాన్యాల విషయంలో స్వయంపోషకత్వాన్ని సాధించగలదని ఆశాభావాన్ని శ్రీ గోవిందనారాయణ్ ప్రకటించారు.

అయన తెల్పారు.

భారత్‌లో ఆహారపరిస్థితిని గూర్చి అడుగగా ప్రస్తుతం పరిస్థితి బాగున్నదని అయితే వర్షాకాలం అంతమైతేగాని పరిస్థితి సరిగా తెలియదని తెలిపారు. అంతకు పూర్వం శ్రీ దేశాయ్ ప్రపంచబ్యాంకు సంస్థ అధ్యక్షులు జార్జ్ డబ్ల్యు బాల్‌తో సమావేశమయ్యారు.

రస్క్‌తో సమావేశానంతరం అయన జార్జ్ డబ్ల్యు. బాంప్ఫీ ప్రెస్ అసోసియేషన్ సభ్యులతో చర్చిస్తారు మరుసటి రోజున జాన్సన్‌ను కలుసుకొనే ముందు అంతర్జాతీయ ద్రవ్యనిధి డైరెక్టరును, ఆర్థిక కార్యదర్శిని కలుసుకుంటారు.

ఇదిలావుండగా భారత రూపాయి అధికార విలువతగ్గింపును రక్షణకార్యదర్శి మెక్నమారా సమర్థించినట్లు సమాచారంగాను న్యూయార్క్ టైమ్స్ తెలిపింది.

జి. శివయ్య వివరణ

(1 వ పేజీ తరువాయి)

ముఖ్యమంత్రి ఆశాభావం వ్యక్తం చేశారు.

పరస్పర సంయమనం ఎక్కడయినా పాటించి దానిని నిరర్థకపరచినందుకు లాభపడ్డ ప్రభుత్వానిదని. ఉద్యోగులను గాని కలగజేసుకోవలసిందని ఆయన హామీయిచ్చారు.

రాష్ట్ర ఆర్థిక పరిస్థితి గురించి మీడియా వివరాల పరిస్థితి ఎదుర్కొనుచున్నందుకు ఉద్యోగులకు తగిన సూచనలను ఇవ్వడమను ప్రభుత్వం తప్పక పాటించగలదని చెప్పుకున్నారు

అంతకుముందు డి యస్. ఉపాధ్యాయులు శ్రీ డి. రత్నం సరాసరి చర్యను యుగిగా ధరలను అనుసరించి జీతాలని వాదించారు ధరల పెరుగుదలకు సమతర్పణంతగా అనుసరించి జీతాలు పెంచడం ప్రభుత్వం పిల్చాన్ని కలగగ చేయాలన్నారు. నూతన వేతన స్కేళ్ళను సరిగ్గా పరిశీలించేందుకు ఉద్యోగుల సంస్థల ప్రతినిధులతో నేడుగా చర్చలు జరపాలని కోరారు

అంతకుముందు ఇంకా శ్రీ ఎం. అన్నదాత మాధవరావు (జనసంఘ్). ఆర్. సత్యనారాయణరాజు (మార్క్సిస్టు) తులూరుపుల నాగేశ్వరరావు (యం. పీ.) రాజారావు, జి మార్కండేయ నారాయణ (కాంగ్రెస్) హెచ్ యు బాలసుబ్రహ్మణ్యం వై. వెంకటరావు, సి. హెచ్. సత్యనారాయణ (పి. యస్) ఎల్ సలాముద్దీన్ ఒబెసీ (ఎఫ్) సి పి. టి. రావు (ఇండి) కార్డర్, టి. యస్ మూర్తి (పి డి. ఎఫ్) రత్నప్పగుండి (పి. యస్) శ్రీమతి జె ఈశ్వరమ్మ (రిపబ్లికన్) తమ్మలో పాల్గొన్నారు. వారాపు అందరూ పరిపాలనపరమయిన సిఫారసులను వివరించారు. విదేశీయులు రక్షణ చేయవలసిన అవసరాన్ని కొందరు నొక్కి చెప్పారు.

సెప్టెంబర్ 15 'అసెంబ్లీ చలో'

అఖిలపక్ష కమిటీ నిర్ణయాలు

హైదరాబాద్, సెప్టెంబరు 10

సెప్టెంబరు 15 న ప్రారంభం కలిగిన ఆందోళనను సమర్థించి అఖిలపక్ష కార్యదర్శుల సంఘ సారథ్య సంఘం నేడు సమావేశమై కొన్ని నిర్ణయాలు చేసింది.

హైదరాబాద్ పట్టణ అఖిలపక్ష కార్యవర్గం శ్రీ కే. ఎల్. నరసింహ (కమ్యూ) కన్వీనరుగా శ్రీయుతులు పి. లక్ష్మీనారాయణ (మార్క్సిస్టు) బాకారి కాసుద్దీన్ షఫీ సిద్దీకీ (స్వతంత్ర), గంగాశంకర్ వ్యాస్ (జనసంఘ్), శ్రీమతి జె. తుక్కారెడ్డి (రిపబ్లికన్)లు సభ్యులుగా ఏర్పడినారు

సెప్టెంబరు 15 న 'చలో అసెంబ్లీ' ఆందోళనను జరపటానికి కార్యవర్గం నిర్ణయించింది.

ఆహార ధాన్యాల ధరల పెరుగుదలకు రిటెంచ్‌మెంట్ హెచ్చింపును, భూమిశిస్తు పెంపును జరపరాదని ఏకగ్రీవ తీర్మానాలు హెచ్చింపునందుకు నిరసనగా ప్రభుత్వంపై అభిప్రాయాన్ని ప్రకటించటానికి ఈ ఆందోళన ఉద్దేశం కలిగిందని శ్రీ పి హనుమంతరావు తెలియజేస్తారు.

జరిగిన సభలో ప్రధానంగా ప్రభుత్వ ఉద్యోగులు, విద్యార్థులు పాల్గొనడం జరిగింది. ఈ సభలో ఆహార ధాన్యాల ధరల పెరుగుదలకు, రిటెంచ్‌మెంట్ హెచ్చింపుకు, భూమిశిస్తు పెంపుకు జరపరాదని తీర్మానించడమైనది. ఈ తీర్మానాలు ప్రభుత్వానికి పంపబడినవి.

ఈ సభ తరువాత జరిగిన సమావేశంలో ఈ తీర్మానాలు ఆమోదించబడినవి.

13 వ తేదీన హైదరాబాద్‌లో సాయంత్రం 7 గంటలకు. సెప్టెంబరు 14 న సాయంత్రం 5 గంటలకు అక్కడక్కడ, 7 గంటలకు సికింద్రాబాద్ అంతటా బహిరంగసభలు జరుగుతాయి.

119 మంది అమెరికన్ సైనికుల తుడిచివేత

వియత్నాంలో బలాల వీరోచిత చర్య

సైగాన్ సెప్టెంబరు 10

దక్షిణ వియత్నామ్‌లో గత రాత్రి అమెరికన్ నావికా సైనికులకు దక్షిణ వియత్నామ్ జాతీయ విమోచన సైన్యానికి మధ్య 6 గంటలపాటు జరిగిన తీవ్ర పోరాటంలో మొత్తం 119 మంది అమెరికన్ సైనికులు చనిపోవడంగాని, గాయపడడంగాని జరిగిందని అమెరికన్ సైనిక ప్రతినిధి నేడిక్కడ ప్రకటించారు

అమెరికాలో పౌరహక్కుల ప్రదర్శనల దీక్ష

మనుగడ 14 రాత్రులు ప్రదర్శనలు

మిల్వాకీ (విస్కాన్సిన్) సెప్టెంబరు 11

అమెరికాలో విస్కాన్సిన్ రాష్ట్రంలోని మిల్వాకీ పట్టణంలో గడచిన 2 వేలమంది పౌరహక్కుల ప్రదర్శనలు వరుసగా 14వ రాత్రి శుక్రవారం నిరసించి ప్రాంతంలో ప్రదర్శనలు జరిపారు.

దేవరకొండలో రైతు ప్రదర్శన

(1 వ పేజీ తరువాయి)

రెడ్డి ప్రసంగిస్తూ ఇప్పటికైనా తీర్పు నమస్కరించి ప్రభుత్వం రైతాంగం నుండి 1962 నుండి వసూలుచేసిన అదనపు భూమి శిస్తును తిరిగి చెల్లించకుండా ఎగనీసేందుకు ప్రయత్నిస్తున్నదని ఆయన అన్నారు

కాంగ్రెస్‌వారుకూడ నైతిక ఈ అక్రమ విధానాల్ల వ్యతిరేకతను వ్యక్తం చేస్తున్నారని అన్నారు రిటెంచ్‌మెంటులాంటి దివాళాకోరు విధానాలను అమలు పరుస్తున్న ప్రభుత్వ తీరును ఆయన గర్హించారు

భూమిశిస్తు హెచ్చింపు మొదలైన ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఈ నెల 15 వ తేదీన హైద్రాబాద్‌లో అసెంబ్లీ భవనం ఎదుట వివిధ రాజకీయ పార్టీల ఆధ్వర్యాన జరిగే ప్రజా ప్రదర్శనలో పాల్గొనవలసిందిగా బహిరంగ సభలో నాయకులు తాలూకా ప్రజానీకానికి విజ్ఞప్తి చేశారు

నేటి ప్రజా ప్రదర్శనలో పాల్గొన్న ప్రముఖులు, కార్మికులకు తాలూకా కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శి శ్రీ రాములు కార్మిక అభినందనలు తెలుపుతూ భవిష్యత్ ఆందోళనా కార్యక్రమంలో పాల్గొనాలని, వ్యవసాయ కార్మికులు బహిరంగా పాల్గొనాలని కోరారు

తణుకులో వెయ్యిమందితో ప్రదర్శన

(విశాలాంధ్ర విలేకరి)

తణుకు, సెప్టెంబరు 11

తణుకులో నేడు తాలూకా కమ్యూనిస్టు సమితి తాలూకా వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో 1000 మంది ప్రజలతో అధిక ధరల వ్యతిరేక ప్రదర్శన జరిగింది.

రేపరేపలాడే అరుణ పతాకాలను పట్టుకొని వేయి కంఠాలు ఒక్క మాటగా కంట్రోలు ధరలకే నియ్యండి సరఫరాచేయండి; అధిక ధరలు తగ్గించాలి, తంబిడి భూములకు ఇళ్ళస్థలాలకు పట్టాలు జారీచేయాలి అంటూ నినదించగా తణుకు పట్టణం దద్దరిల్లిపోయింది.

30 గ్రామాలనుండి వచ్చిన ప్రజలు ఈ ఉద్యోగంపుకో పాల్గొన్నారు

5300 సంతకాలతో కూడిన వినతి పత్రాన్ని తహశీల్దారుకు, ఎ. పి. ఓ కు సమర్పించారు ప్రభుత్వం నిర్లక్ష్యంచేసిన 78 పైచిలుకే నియ్యం గా మారిపోయి అమ్మబడే బట్టు దూరాలని, తణుకు తాలూకాలోనుండి లారీలలో, సైకిళ్ళపై ఇతర ప్రాంతాలకు అమ్ముడుపోతున్న నియ్యం రేటాలను అరికట్టాలని అడుగుతోంది.

అన్ని షాపులలోను కంట్రోలు ధరలకే నియ్యం అమ్మడము చూస్తామని, దానికి విరుద్ధంగా ప్రవర్తించిన షాపు యజమానులపై చెప్పులు రద్దు చేస్తామని తహశీల్దారు. ఏ. పి. ఓ. ల ప్రదర్శనలకు వాగ్దానం చేశారు. నియ్యం దొంగ రవాణాను అరికట్టటానికి కూడా వారు యత్నిస్తారు.

అనంతరం శ్రీ కలిపండి భీమరాజు అధ్యక్షతన జరిగిన బహిరంగ సభలో జిల్లా కమ్యూనిస్టు నాయకులు శ్రీ నండూరి సత్యనారాయణ, శ్రీ పోలిశెట్టి అప్పన్న అధిక ధరలవల్ల బాధపడుతున్న బాధలను వివరించి ధరలను తగ్గించడానికి ప్రజలు ఈ ఉద్యమం నడుపవలసిన అవసరం గురించి ప్రసంగించారు

గుంటూరులో వ్యవసాయ కార్మిక ప్రదర్శన

గుంటూరు జిల్లాలో వ్యవసాయ కార్మిక సంఘ ఆధ్వర్యాన 21 గ్రామాలకు చెందిన

(మిగతా 2 వ పేజీలో)

భరత్‌పూర్ - జైపూర్ రోడ్డు మూసివేత

జైపూర్, సెప్టెంబరు 11

రాజస్థాన్‌లోని భరత్‌పూర్ పట్టణాన్ని చుట్టుపక్కలవుండే కిలోమీటరు కోసం భరత్‌పూర్ ముఖ్యులు మధ్య జాతీయ రహదారిని మూసివేశారు.

హర్యానాలో కొత్త పార్టీ

చండీగఢ్ సెప్టెంబరు 11

హర్యానా పాలకపార్టీ అయిన సంయుక్త దళ్‌లోని 30 మంది జనసంఘేతర సభ్యులలో 29 మంది "విశాల్ హర్యానా పార్టీ" అనే ఒక ప్రత్యేక రాజకీయ పార్టీని నేడు స్థాపించారు.

సంయుక్త దళ్ కు 17 మంది సభ్యులతో ఏర్పడిన నవీన భారతీయ జనతాపార్టీకి దాని అధ్యక్షులు, ఆరోగ్య మంత్రి మహాబీర్ శాస్త్రి నేడు దాన్ని విశాల్ హర్యానా పార్టీలో కలిపివేసినట్లు సమాచార మంత్రి శ్రీ రావు బీరేంద్రసింగ్ పత్రికా విలేకరులకు చెప్పారు. అయన ఈ కొత్తపార్టీకి అధ్యక్షుడు ఇందులో ఇద్దరు స్వతంత్రులు సభ్యులుగా చేరారు

రేపటికన్ పార్టీ టికెట్టుపై ఎన్నికైన శ్రీ రాంప్రసాద్ కొత్తపార్టీలో చేరలేదు అయినప్పటికీ అయన, అయన పార్టీ సంయుక్త దళ్ ప్రభుత్వాన్ని బలపరుస్తాయని సమాచార మంత్రి చెప్పారు.

బీహారులో రైతుల వీరోచిత పోరాటం

భూస్వాములను ప్రతిఘటించి పంటను కాపాడుకొన్న ఉదంతం

కతిహార్ సెప్టెంబరు 11

బీహార్‌లో పూర్ణియా జిల్లా కతిహార్ సబ్‌డివిజన్‌లోని నవాబ్‌గంజ్ గ్రామంలో 1000 మందికొలది కౌలు రైతులు భూస్వాముల ఎముకుడు బళ్ళతో ప్రతిఘటించి, 500 ఎకరాలలో కాయ కష్టించి, పండించిన పంటను కాపాడుకొన్నారు.

ఈనెలలో గతకొద్దిరోజుల క్రిందట జరిగింది "కౌలుదారుల కష్టఫలితం దక్కవలసిందే కౌలుదారుకే" అని నినాదాలిస్తూ వారు పైకెగసి పోరాడారు.

ఈ సందర్భంలో పోలీసులు ఇద్దరు కమ్యూనిస్టు నాయకులను అరెస్టు చేశారు.

నానక్‌సాగర్ ఇంజనీర్ల పత్రాలు పోలీసుల స్వాధీనం

ఆర్మూర్, సెప్టెంబరు 11

నానక్‌సాగర్‌డామ్ ఎక్జిక్యూటివ్ ఇంజనీర్‌కు చెందిన పత్రాలన్నింటిని నేడు పోలీసులు స్వాధీనం చేసుకొన్నారు

ముగుసు సమ్మెలతోబాటు పర్యాప్తి సంయోగిత్వకరోనే నిజమిస్తా అని పర్యాప్తి సర్వంగా జరుగనానికి వీలుగా తీసుకున్నారని జిల్లా కలెక్టరు తెలియజేశారు

ఆఫ్రికా శిఖరాగ్రసభ ప్రారంభం

ఉమ్మడి సమస్యలకు ఉమ్మడి పరిష్కారాలు

అవసరమని ఇథియోపియా చక్రవర్తి ఉద్బోధ

(కిన్షాసా-కాంగో) సెప్టెంబరు 12

ఆఫ్రికా దేశాల శిఖరాగ్ర సభ నేడిక్కడ ప్రారంభమైంది. ఈ సభకు మొత్తం 31 రాజ్యాలకు ప్రాతినిధ్యం వుంది 18 దేశాల రాజ్యాధినేతలు, 11 రాజ్యాల మంత్రులు పాల్గొంటున్నారు.

ఆఫ్రికా దేశాలవారు తమ ఉమ్మడి సమస్యలను, ఉమ్మడి పరిష్కార మార్గాలను అన్వేషించడానికి అవసరం అని యీ సభను ప్రారంభిస్తూ ఇథియోపియా చక్రవర్తి ఉద్బోధించారు.

నైజీరియా అంతర్యుద్ధానికి తక్షణం ఏకీ ఒక పరిష్కారం చెప్పారు

మన దేశాలను రాజకీయ సంక్షోభం వదిలి వదిలి వస్తున్నది. పరిణామం పరమ ఆర్థిక సామాజిక రంగాలలో అభివృద్ధి పథకాలపట్ల శ్రద్ధ చూపలేకపోయాయి అని అయన అన్నారు

'ప్రేమ పక్షులకు' వ్యతిరేకంగా మహాసభ

మహారాష్ట్ర జనతాపక్షిత్ ఆధ్వర్యంలో

పూణా సెప్టెంబరు 11

మరాఠీ మహారాష్ట్ర 'ప్రేమికులకు' వ్యతిరేకంగా ప్రజాభిప్రాయాన్ని సమీకరించడం కోసం మహారాష్ట్ర జనతాపక్షిత్ ఈ నెల చివరి వారంలో ఒక మహాసభను జరుపనున్నది

ఈ మహాసభకు అధ్యక్షులు జస్టిస్ మార్కండేయ కాట్జు అధ్యక్షులు శ్రీ ఎ కె గోపాలన్ పి. టి. ఐ విలేకరితో మాట్లాడుతూ వివిధ ప్రజాస్వామిక పార్టీల నాయకులు ఈ మహాసభలో పాల్గొనగలరని తెలియజేశారు ఈ మహాసభ ఏకగ్రీవ జరిగేది, ఎక్కడజరిగేది ఇంకా నిర్ణయం కాలేదని అయన అన్నారు

దసరాకు అదనంగా చక్కెర

న్యూఢిల్లీ సెప్టెంబరు 11

వచ్చే పండుగల అవసరాలను దృష్టిలో వుంచుకుని కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలకు ప్రస్తుతం యిస్తున్న చక్కెర కోటాకంటే 1.37 లక్షల టన్నులు కొంతగా అదనంగా 20 శాతం చక్కెరను యీ నెల కోటాలో పెంచింది.

హైదరాబాద్ జిల్లా వార్తలు

నాథులా ఘర్షణ

(1 వ పేజీ తరువాయి)

నిరసన జరపాలి

2. పోరాట నిరసన జరిగిన తక్షణం ఇరుపక్షాల సైనికాధికారులు సమావేశం కావాలి

నేటి సాయంత్రం 2.30 గంటలనుండి నాథులావద్ద సరిహద్దుపై కాల్పులు జరగకుండా నిలిచిపోయినట్లు తాజా సమాచారం తెలుపుతున్నది.

తొలి వార్తలు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 12

నాథులావద్ద సరిహద్దు ప్రాంతంలో సైనికులు చేసుకున్నందు కాల్పులు కొనసాగుతున్నట్లు సోషలిస్టు పార్టీ రక్షణ సంస్థితత్వ శాఖకనిసిన వర్తమానం ప్రకారం తెలుస్తోంది. అయితే కాల్పుల తీవ్రత మాత్రం తగ్గినదని తెలుస్తున్నది

న్యూఢిల్లీ, సెప్టెంబరు 11

సిక్కిమ్ సరిహద్దులోని నాథులా ప్రాంతంలో చైనా సైనికుల పిరంగులోను తూటాలతోను నేడు జరిగిన భారత సైనికులపై కాల్పులు జరిపారు. ఈ కాల్పులలో కొందరు భారతీయ సైనికులు మరణించారు. అనేకులు గాయపడ్డారు.

ఈ కాల్పులు నేటి సాయంత్రం వరకు కొనసాగుతూ వున్నవని ఢిల్లీలో సైనిక శాఖ ప్రతినిధి ప్రకటించారు.

ఆత్మరక్షణకు భారత సైనికులు జరిపిన ఎదురు కాల్పులు ఫలితంగా చైనా సిక్కిమ్ సరిహద్దులో కొన్ని స్థానాలు సంపాదించి వుంటాయని ఆ ప్రతినిధి తెలిపారు.

పెకింగ్ కథనం

నాథులావద్ద నేడు జరిగిన కాల్పుల వార్తను ప్రచారం చేస్తూ పెకింగ్ రేడియో 60 మంది భారతీయ సైనికులు చైనా భూభాగంలోకి చొచ్చుకు వచ్చారని, అందుకు ముందు భారత సైనికులు కవ్వింపులతో చైనా సైనికులపై కాల్పులు జరిపారని, నేటి సంఘర్షణలో చైనా సైనికులలో 25 మంది మరణించగా, గాయపడడం గాని జరిగిందని పేర్కొన్నది.

చైనా సైనికులు సిక్కిమ్ సరిహద్దులను అతిక్రమించి, చొచ్చుకు రావడానికి సెప్టెంబరు 7 న ప్రయత్నించారు తిరిగి 9, 10 తేదీలలో వారు అదే ప్రయత్నం చేశారు.

అంతకు ముందు ఆగస్టు నెలలో ఒక సారి చైనా సైనికులు ఇలాంటి ప్రయత్నం చేశారు

భారత్‌పై చైనా కవ్వింపు

కొలంబోలో శ్రీ కృష్ణమీనన్ విమర్శ

కొలంబో, సెప్టెంబరు 12

చైనావారు భారతదేశాన్ని కవ్వించి తగవాడానికి దిగాలని ప్రయత్నించుతున్నారు అని సిక్కిం చైనా సరిహద్దులో జరిగిన సంఘటనలు, మాజీ రక్షణమంత్రి శ్రీ వి. కె. కృష్ణమీనన్ నేడిక్కడ వ్యాఖ్యానించారు.

సీలాన్ రేడియో కేంద్రం నుంచి ప్రసారమైన ఒక గోష్ఠిలో శ్రీ మీనన్ సరిహద్దు ఘర్షణలు ముమ్మరమయి ఎలా పరిణమించగలవనేది చైనావారి దర్శనపైనే ఆధారపడి ఆధారపడవలసివస్తుంది.

ఎదటి వారిని అవమానించడం, దూషించడం జరపడం, అంతర్జాతీయ సాంప్రదాయాలను నిరాకరించడం - యిదే చైనా వారి అలవాటు అని అయన అన్నారు.

అసియాలోని ఒక సెక్రటేరియట్, అంతర్జాతీయ సోషలిస్టు పరిషత్తు ప్రతినిధి మొన్నటి దేశం యిలా జరుగుతూ వొస్తున్న తీరుతో అయన అన్నారు.

చైనా వారు భారత దేశంమీద దురాక్రమణ చేశారు; అసియా ఖండంలోనూ తగవాడారు వ్యవహరించారు; చివరకు పోలియో యీనియన్‌తో కూడా తగవాడారు తెచ్చుకున్నారు వారుగనక యిలా చేయకుండా వుండినట్లయితే స్వాతంత్ర్యానికి అభ్యుదయానికి ప్రతి యుద్ధ రంగంగా వుండేవుండేది. విదేశాంశం సమస్యలన్నా ఉండే వర్తించుకుంటే అని అయన చెప్పారు.

సబ్-ఇన్‌స్పెక్టర్ చేతి ఖాళీపైకొల్పులు

హైదరాబాద్ సెప్టెంబరు 10

కుటుంబంలో వచ్చిన భేదాభిప్రాయాల వలన తనభార్య ప్రమీలను చిత్రాపురిలో పనిచేస్తున్న పోలీసుసబ్ ఇన్‌స్పెక్టరు కె. డి. మహాలింగేశ్వరరావు కిరాతకంగా కొట్టాడు ఈ సబ్-ఇన్‌స్పెక్టరు తన కత్తితో ఒక వేలు కోసి ఉద్యోగంలో ప్రవేశించాడు ఈ సంఘటన జరిగిన రోజున తన సర్వీస్ రివాల్వర్ తీసుకువెళ్ళి తన భార్యమీదకు గుండ్లు పేల్చాడు అయితే వాటిలో బాలకాలం గురి తప్పిపోయాయి తరువాత సర్కిల్ ఇన్‌స్పెక్టరు తన రివాల్వరుతో నుంచి కాల్చివేశాడు.

బొంబాయి నుండి గుజరాత్ వ్యాపారవర్గాల నిష్క్రమణ

శివసేన చర్యల ఫలితంగా

రాజ్‌కోట్, సెప్టెంబరు 10

పాలా సంవత్సరాలుగా బొంబాయిలో స్థిరపడిన కచ్ వ్యాపారులు వారి కుటుంబాలు, ఎస్టేటులు, ఆస్తులపై 'శివసేన' జరుపుతున్న దాడులకు బెదిరి పెట్టెలు కట్టుకొని వచ్చి పెద్దమొత్తం వ్యవసాయం ప్రారంభించారు అని తెలుస్తున్నది.

దీని పరిధిలోనే కచ్‌లోని ముంద్రా, ముంద్ర ఆస్థానాలలోని వారవంతమైన భూముల కొరకు పిపరీతంగా పెరిగిపోయాయి. పాలా సంవత్సరాల క్రితం ఈ ప్రాంతాలలోనే వారు బొంబాయికి వెళ్ళారు

కొందరుండి వ్యాపారులు, ప్రభుత్వ భూముల కోసం, ప్రయత్నాలు చేస్తున్నారు. కచ్‌లో దాదాపు సూపింట తెలుపంతటి భూమి వారికలేనందారు వుంది దీని విలువ 10 లక్షల వరకూ వుంటుంది.

ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలకు ఖండన

జంటనగరాల హోటల్ వర్కర్ల యూనియన్ సమావేశంలో

హైదరాబాద్, సెప్టెంబరు 12

నిజాం రాష్ట్రంలోని యూనియన్ కార్యాలయంలో జంటనగరాల హోటల్ వర్కర్స్ యూనియన్ సర్వసభ్య సమావేశం నిన్న జరిగింది. యూనియన్ అధ్యక్షులు శ్రీ సలాం షాహిది సమావేశానికి అధ్యక్షత వహించారు. శ్రీయుతులు సాంబమూర్తి, జి రామన్ నాయర్, షేక్ బాబాల్, పల్లేరులు ప్రసంగించారు.

ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ఖండిస్తూ తీర్మానించింది. వేతన సంఘం నివేదికను ప్రచురించడంపట్ల నిరసించార

5 వ దక్షిణ సెంటాంగ్యులర్ పోటీలు

ప్రతిభావంతమైన ఆటతో ఆంధ్ర, సింహళంతో డ్రా

ఏ జట్టూ గోల్ చేయని పరిస్థితి

కొలంబో, సెప్టెంబరు 11

కొలంబో నుగదదాస స్టేడియంలో జరుగుతున్న 5 వ దక్షిణ సెంటాంగ్యులర్ ఫుట్ బాల్ పోటీలలో ప్రతిభావంతమైన ఆటను కనబరిచి ఆంధ్ర జట్టు, శక్తివంతమైన సింహళం జట్టును గోల్ చేయలేని స్థితిలో ఉంచి ఆట డ్రా అయ్యేలా చేయగలిగింది ఏ జట్టూ ఒక గోలు మాత్రం చేయలేదు. ఆంధ్రజట్టు ఆట అంతా సింహళజట్టు గోల్ చెయ్యకుండా చెయటంతోనే సరిపోయింది.

ఈ ఆటలో సింహళజట్టు గెలవకపోవటానికి సింహళజట్టులో దెబ్బగొట్టే దొరవలోపించటమే. సింహళ ఆటగాడు ఆమిదాన్‌కు 4 గోల్‌చేసే అవకాశాలు వచ్చాయి. అయినా అతను ఆ అవకాశాల్ని ఉపయోగించుకోలేక పోయాడు. రెండవ ఎక్కువ నుండి ఆంధ్రజట్టు గోల్‌చేసే ఉద్దేశంతో లేనట్టు కనబడింది. ఒకటి రెండు సార్లు ఆంధ్ర జట్టు గోల్ చేయటానికి ప్రయత్నించినా సింహళ జట్టు ఆటగాళ్ళు అన్వర్ అమీర్, నళిన్ పేరేరా, గోల్‌కీపర్ లియనాల్ పైరిస్‌ల ప్రతిభావంతమైన డిఫెన్సును ఆంధ్ర జట్టు భేదించలేకపోయింది. ఆంధ్ర జట్టు ఆటగాళ్ళు గోలకీపర్ అర్జార్, వెంకట అజగాళ్ళు కరీమ్, అప్పారావు. స్వినాల్‌లు మంచి డిఫెన్సు చూపించారు.

బెంగుళూరులో టేబుల్ టెన్నిస్ పోటీలు

సెప్టెంబరు 15న ప్రారంభం

బెంగుళూరు, సెప్టెంబరు 11

బెంగుళూరు సైఎమ్ సి.ఏ గ్రౌండ్సులో జాతీయ టేబుల్ టెన్నిస్‌పోటీలు సెప్టెంబరు 15 నుండి ప్రారంభ మవుతాయి. దేశంలోని ప్రసిద్ధ ఆటగాళ్ళంతా పాల్గొనగలరు. ఎస్. ఆర్. పోద్దియా జి. ఎ. ఎమ్. సర్వంట్, మీర్ ఖాసిమ్ అలీ మొదలైన ప్రసిద్ధ ఆటగాళ్లు ఈ పోటీలలోపాల్గొంటారు. స్త్రీల పోటీలలో, భారత ఛాంపియన్ టేబుల్ టెన్నిస్ ఆటగత్తె కుమారి ఉషాసుందర్‌రాజ్ స్త్రీల పోటీలలో పాల్గొంటుంది.

పోటీలు సెప్టెంబరు 15 ఉదయం 9 గంటలకు ప్రారంభమవుతాయి, దాదాపు 5 వేల మంది ప్రేక్షకులు చూడటానికి వీలుగా ఏర్పాట్లు జరిగాయి. ఈ పోటీ మైసూర్ టేబిల్ టెన్నిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరుగుతాయి.

భారత దేశంచే పాస్ట్ బవుల్స్ కొరకు అన్వేషణ

బొంబాయి, సెప్టెంబరు 11

దేశంలోగల పాస్ట్ బవుల్స్‌ను అన్వేషించి వారికి మంచి శిక్షణ యిచ్చి, ప్రతిభావంతమైన బవుల్స్‌గా తయారు చేయటానికి ఎన్. ఆర్. ఆర్. కాలేజీపై నెస్సీస్ క్రికెట్ జట్టు విజయం

విజయవాడ, సెప్టెంబరు 11

స్థానిక పి. డబ్ల్యు. డి. గ్రౌండ్సులో ఎన్నబడిగిన ఒక క్రికెట్ పోటీలో ఎన్. ఆర్. ఆర్. అండ్ వి ఆర్ ప్రముఖ కళాశాల జట్టును, నెస్సీస్ అసోసియేషన్ క్రికెట్ జట్టు 8 వికెట్లతో నోడించింది.

ఎన్. ఆర్. ఆర్. కాలేజీ 46 పరుగులు (ఫ్రాంక్ విన్స్‌లో 12) నెస్సీస్ జట్టు 2 వికెట్లకు 50 పరుగులు (డి. వి రావు 25, వి ఎన్.ఆర్. మూర్తి 13 అవుటుకాలేదు)

రాజమండ్రిలో కీ॥ శే॥ రా జా రా వు 4 వ వర్ధంతి సభ

రాజమండ్రి, సెప్టెంబరు 11

రాజమండ్రి కృష్ణారావుపేట యువజన సంఘం ఆధ్వర్యాన మొన్న కీ॥శే॥ గరికపాటి రాజారావు 4 వ వర్ధంతి సభ జరిగింది సభకు [illegible] ప్రవాసాంధ్ర యువ [illegible] పాలిశెట్టి రాజేశ్వరరావు అధ్యక్షత వహించారు.

శ్రీ కొర్రాపాటి లక్ష్మణస్వామి వర్ధంతి సభ గురించి ప్రసంగించారు.

ప్రేయసులు అని పట్టాభి, వరదాచలపతి, పెద్ది రెడ్డిముత్యాలు, నెమాలిపాత్రస్వామి ప్రముఖులు రాజారావు జీవిత, ఆదర్శాలను మాధవత, వ్యక్తిత్వం, తదితర విషయాలపైవివరంగా ప్రసంగించారు. శ్రీ అప్పారావు వందన సమర్పణ చేశారు

డా॥ రా జా రా వు ఓపెన్ ఎయిర్ థియేటర్ ప్రారంభం

గోదావరి పుష్కర ఎగ్జిబిషన్‌లో

రాజమండ్రి, సెప్టెంబర్ 11

గోదావరి పుష్కరం ఎగ్జిబిషన్ స్టేడియం గ్రౌండ్స్‌లో నిర్మించిన ఓపెన్ ఎయిర్ థియేటర్‌కు మొన్న కీ॥ శే॥ డా॥ గరికపాటి రాజారావు జ్ఞాపకార్థం "డా॥ రాజారావు ఓపెన్ ఎయిర్ థియేటర్" అని పేరు పెట్టారు. గుమస్తాల వ్యవస్థానకులు శ్రీ తన్నీరు బుల్లయ్య అధ్యక్షతన దీనికి ప్రారంభోత్సవం జరిగింది.

ప్రఖ్యాత రామాయణ కళా సమితి వ్యవస్థాపకులలో ఒకరయిన శ్రీ వేదూరి వెంకన్న కీ. శే॥ శ్రీ రాజారావు చిత్రపటాన్ని ఆవిష్కరించారు.

అధ్యక్షులు శ్రీ బుల్లయ్య ప్రసంగిస్తూ రాజారావు ఒకవ్యక్తికాదనీ, ఆయన ఒక ఉద్యమం అని అన్నారు. శ్రీ రాజారావుపేర ఓపెన్ ఎయిర్ థియేటర్ నిర్మించాలని లోగడ మున్సిపాలిటీ తీర్మానంచేస్తూ ఇంత వరకు అమలుపరచకపోవడం లోపమేనని అని అన్నారు. దాని నిర్మాణానికై రాజమండ్రిలోని అందరూ కాయకష్టంతో కృషి చేయాలని అన్నారు.

రాజారావు ప్రజా సేవకుడుగా రాజకీయవాదిగా ఆ మోమైన ఆకర్షణ శక్తితో జీవించాడని, కళాపరంగా ఆయన చేసిన సేవ మరిత్యాత్మకమైనదని, కానన సత్యుడు శ్రీ చిట్టూరి ప్రభాకరచౌదరి, ప్రసిద్ధ వేణువు ఆర్టిస్టు శ్రీ కుమార్‌కా ప్రసంగిస్తూ అన్నారు.

రాజమండ్రిలో పుష్కర ఎగ్జిబిషన్ ప్రారంభం

రాజమండ్రి, సెప్టెంబర్ 11

రాజమండ్రిలో గోదావరి పుష్కరమహోత్సవ సందర్భంగా స్టేడియంలో ఏర్పాటు చేయబడిన ఎగిబిషన్‌కు ఆంధ్రప్రదేశ్ దేవాదాయ ధర్మాదాయ శాఖామంత్రి శ్రీ రామలింగరాజు ఈ నెల 9న ప్రారంభోత్సవం చేశారు దీనిని 'ది గోదావరి ఎగ్జిబిషన్ వారి ఆధ్వర్యాన ఏర్పాటు చేశారు.

ఎగ్జిబిషన్ కార్యదర్శి శ్రీ టి. సుబ్బారావు స్వాగతం చెప్పారు.

మతమౌఢ్యం అత్యంత ప్రమాదకరం

వినోబాజన్మదినసందర్భంగా ప్రధాని ప్రసంగం

న్యూఢిల్లి, సెప్టెంబరు 11

మతాన్ని రాజకీయాలతో ముడిపెట్టారు. ఇతర విషయాలు అభిమానించలేనివారు తమ స్వంత మతానికిస్థానం చేకూర్చలేరు ఎత్తమౌఢ్య ఏర్పాటులో ఉన్నా ప్రమాదకరమే, అది దేశ ఐక్యత, ప్రేమ, అహింసలను ప్రళయతో సహా పెల్లగిస్తుంది అని ప్రధాని శ్రీమతిగాంధి అన్నారు.

వినోబాభావేచే స్థాపించబడ్డ శాంతిసేన శాఖలు దేశమంతటా అన్ని ఎత్యాలయాలకూ వ్యాపించాల్సిన అవసరం ఉన్నదని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి అన్నారు.

వినోబా 73 వ జన్మదినం సందర్భంగా గాంధి మ్యూజియంలో ఢిల్లి సర్వోదయ మండల్ ఏర్పరచిన సభలో ప్రసంగిస్తూ ఆమె పై విధంగా అన్నారు. శ్రీమతి లలితాశాస్త్రి సభకు అధ్యక్షత వహించారు.

ప్రసంగంలో అహింస సిద్ధాంతాలు, విద్యార్థుల ఆందోళనలు, ఆరావలీ మిగతా చెలాల్లో జరిగినవి, వాటి ప్రభావము మన విద్యార్థులపై కూడా పడింది.

ప్రజలలో శాంతి, అహింసా గుణాలు అభివృద్ధి పరచటానికి శాంతి సేన ఉపకరించగలదని ఆమె అన్నారు.

ఎస్. ఆర్. ఆర్. కాలేజీపై నెస్సీస్ క్రికెట్ జట్టు విజయం

విజయవాడ, సెప్టెంబరు 11

స్థానిక పి. డబ్ల్యు. డి. గ్రౌండ్సులో ఎన్నబడిగిన ఒక క్రికెట్ పోటీలో ఎన్. ఆర్. ఆర్. అండ్ వి ఆర్ ప్రముఖ కళాశాల జట్టును, నెస్సీస్ అసోసియేషన్ క్రికెట్ జట్టు 8 వికెట్లతో నోడించింది.

ఎన్. ఆర్. ఆర్. కాలేజీ 46 పరుగులు (ఫ్రాంక్ విన్స్‌లో 12) నెస్సీస్ జట్టు 2 వికెట్లకు 50 పరుగులు (డి. వి రావు 25, వి ఎన్.ఆర్. మూర్తి 13 అవుటుకాలేదు)

మద్రాసు పై మైసూరు విజయం

బెంగుళూరు, సెప్టెంబరు 11

బెంగుళూరులో మైసూరు - మద్రాసు క్రికెట్ జట్లను మధ్య జరుగుతున్న ఇంటర్ అసోసియేషన్ జూనియర్ క్రికెట్ పోటీలో మైసూరు జట్టు నిన్న ఆట మూడవరోజున 6 వికెట్లతో మద్రాసు పై విజయం సాధించింది. మైసూరు జట్టు విజయానికి వి. ఎస్. విజయకుమార్ ప్రతిభావంతమైన మీడియమ్ పేస్‌బవులింగూ, కెప్టెన్ అనంతరామన్, రమణాథ్‌ల బాటింగు తోడ్పడ్డాయి.

మద్రాసు:- మొదటి ఇన్నింగ్సు 306 పరుగులు, రెండవఇన్నింగ్సు 129 పరుగులు.

మైసూర్:- మొదటి ఇన్నింగ్సు 285 పరుగులు రెండవ 9 ఇన్నింగ్సు 4 వికెట్లకు 175 పరుగులు.



సామాన్యులకు విజ్ఞాన శాస్త్రం

1. లోకాంతర యానం	— కార్ల్‌గ్లిన్	238	7-20
2. మీకు తెలుసా	— ఇలిన్ & సెగాల్	—	4-80
3 అణుబాంబు ప్రేలుడు ప్రాంత వ్యాపిత ప్రమాదం	— కూపర్	150	0-60
4 మనకు విసుడని ధ్వనులు	— కుర్యాత్సేవ్	160	0-60
5 జంతుశాస్త్రం	— ఎ.వలాడోవ్	350	2-55
6 సోవియట్ యూనియన్‌లో అంటువ్యాధులు అదుపులోనికి తెచ్చుట	— వి. ఫ్రాన్స్	110	0-55
7. పక్షులు జగచ్చక్షువు	— యస్. నాపిలోవ్	150	0-90

పోస్టేజి అదనం ప్రతులకు:-

విశాలాంధ్ర పబ్లిషింగ్‌హౌస్, విజయవాడ-2

విశాలాంధ్ర బుక్‌హౌస్, సుల్తాన్‌బజారు, హైద్రాబాద్

ADMARK

ఐ.ఎల్.టి.డి. వర్కర్స్ యూనియన్లో పిడివాద ముఠా విచ్ఛిన్న చర్యలు

పర్యవసానంగా అనపర్తి, రాజమండ్రి, భద్రాచలం, చిలకలూరిపేట బ్రాంచి కమిటీల రద్దు

గుంటూరు, సెప్టెంబరు 12

ఆంధ్రప్రదేశ్ ఐ ఎల్. టి డి. కంపెనీ వర్కర్సు యూనియన్‌కు ద్రోహంచేసి, పోటీయూనియన్‌తో సంబంధాలు పెట్టుకొని, కార్మికుల ప్రయోజనాలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న అనపర్తి, రాజమండ్రి భద్రాచలం, చిలకలూరిపేట బ్రాంచి కమిటీలను ఆంధ్రప్రదేశ్ ఐ. ఎల్ టి డి కంపెనీ వర్కర్సు యూనియన్ కార్యవర్గం రద్దుచేస్తూ తీర్మానించింది

అలాగే యూనియన్ వ్యతిరేక కార్యాకలాపాలలో పాల్గొంటున్న మరికొందరికి ఈ సమావేశం నంజాయిషీ నోటీసు యిచ్చింది

ఆంధ్రప్రదేశ్ ఐ యల్.టి.డి. కంపెనీ వర్కర్స్ యూనియన్ కార్యవర్గ సమావేశం ఈనెల 5, 6 తేదీలలో గుంటూరులో యూనియన్ అధ్యక్షులు శ్రీ తోట్టాపల్లి సత్యనారాయణ అధ్యక్షతన యూనియన్ కార్యాలయంలో జరిగింది

టంగుటూరు, త్రోవగుంట ధీరాల పర్చూరు, చీరకలూరిపేట, గుంటూరు, నందిగామ, తాడికొండ, మంగళగిరి, విజయవాడ భద్రాచలం, కొత్తూరు, రాజమండ్రి బ్రాంచీలవారు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

త్రోవగుంట మహాసభలు ఆగస్టు 13 న పాల్గొనకుండా శ్రీ బాలాజీ దాసు వర్గం తాము ముందుగా ఏర్పాటు చేసుకున్న పాస్టు ప్రచారం బోటీ సమావేశాన్ని ఒంగోలులో జరుపుకొని, పోటీ కమిటీని ఎన్నికచేసినవిషయంపై పలువురు సభ్యులు ప్రసంగిస్తూ శ్రీ బాలాజీదాసుముఠా కార్మిక వ్యతిరేక చర్యలను ఖండించారు. ఈ మురాచేస్తున్న విచ్ఛిన్నకర చర్యలను గట్టిగా ఎదుర్కొనాలని, "ఆంధ్రప్రదేశ్ ఐ. యల్. టి. డి. కంపెనీ వర్కర్స్ యూనియన్" పేరుతో కార్మికులను మోసగించాలని చేసే ప్రయత్నాలను విరమించవలసిందిగాను, కార్మికుల ఐక్యతను కాపాడవలసిందిగాను కోరుతూ తీర్మానించారు

యూనియన్‌కు పోటీగా వ్యవహరిస్తున్న అనపర్తి రాజమండ్రి, భద్రాచలం బ్రాంచి బ్యాంక్ అకౌంట్లను ఆయా బ్రాంచి కమిటీల కార్యదర్శి కోశాధికార్లు అపరేట్ చేయకుండా ఆపుచేయుటకు యూనియన్ వద్ద కార్యదర్శి తీసుకున్న చర్యను ఆమోదిస్తూ తీర్మానించారు.

అనపర్తి, రాజమండ్రి, భద్రాచలం, చిలకలూరిపేట బ్రాంచీలలో లోగడ యేర్పడిన బ్రాంచి కమిటీలు కేంద్ర కార్యవర్గంతో సహకరించకుండా యూనియన్‌కు వ్యతిరేకంగా ఒంగోలులో జరిపిన పోటీ సమావేశంలో పాల్గొని పోటీ యూనియన్‌తో సంబంధం పెట్టుకొని ఎనిచేయు చున్నవి. ఈ చర్య యూనియన్ సభ్యుల, కార్మికుల ప్రయోజనములకు విరుద్ధము, హానికరము గాన, అనపర్తి రాజమండ్రి, భద్రాచలం, చిలకలూరిపేట బ్రాంచి కమిటీలను యూనియన్ నిబంధనావళి 14 వ క్లాజు ప్రకారం రద్దుచేస్తూ తీర్మానించారు.

పై బ్రాంచీలలోని సభ్యుల యొక్క, కార్మికుల యొక్క ప్రయోజనాలను కాపాడుటకు, వారి యిబ్బందులను పేనేజిమెంటు దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుటకు ప్రధాన కార్యదర్శికి, యితర ఆఫీసు బేరర్లకు తగువర్యదు తీసుకొనుటకు అధికారమిస్తూ తీర్మానించారు.

ఎర్రూరు బ్రాంచిలోని శ్రేయోతులు కూరాకుల జోసెఫ్, పాధుప్రకాశం వగైరాలు, తాడికొండ బ్రాంచిలోని శ్రీ దానరిగోపయ్య, కొత్తూరు బ్రాంచిలోని శ్రీ టి. జర్మయ్య యూనియన్ ప్రయోజనాలకు వ్యతిరేకంగా పోటీ యూనియన్‌తో సంబంధం పెట్టుకొని ప్రవర్తించుచున్నందున వీరిని నాసభలోని 8 (ఇ) క్లాజు ప్రకారం పీరిపై ఎందుకు చర్య తీసుకోనరాదో సంజాయిషీని 10 దినములలోపుగా సమర్పించాలని కోరుతూ వారికి నోటీసులు జారీ చేయవలసిందిగా ప్రధాన కార్యదర్శిని ఆదేశిస్తూ తీర్మానించారు.

యూనియన్ ప్రతిపాదించినకోర్కెలపై పేనేజిమెంటు తటస్థవైఖరిని మార్చుకొని సంప్రదింపుల ఫలితాలను ఆమోదించుటకు తమ సంసిద్ధతను తెలియజేసిన దృష్ట్యా, దీర్ఘవర్షం అనంతరం కోర్కెలపై వాని నిర్దిష్టమైన మార్పులను చేయడం అవసరమని కార్యవర్గం అభిప్రాయపడింది. అందుకనుగుణంగా యూనియన్ ఆఫీసు బేరర్లు యీ నెల 8 న మేనేజిమెంటుతో సంప్రదింపులు జరిపారు. తిరిగి అక్టోబరు 4 న సమావేశమై సంప్రదింపులు కొనసాగించుటకు నిర్ణయించారు.

పుష్కర యాత్రికులకు మున్సిపల్ ఆరోగ్యశాఖ అధికారి సూచన

విజయవాడ, సెప్టెంబరు 12

గోదావరి పుష్కరాలకు వెళ్లే యాత్రికులు కలరా నిరోధక ఇంజక్షన్లు తీసుకుని ఇంజక్షన్ తీసికున్నట్లు సర్టిఫికేట్ పుచ్చుకొని వెళ్ళవలసినదిగా విజయవాడ మున్సిపల్ హెల్త్ ఆఫీసు పేరుక ప్రకటనలో పుర ప్రజలను విజ్ఞప్తి చేశారు.

మున్సిపాలిటీ కానిటు యిన్స్పెక్టర్ కార్యాలయాలన్నింటిలోనూ రైల్వేస్టేషన్‌లోనూ, బస్‌స్టాండ్‌వద్ద ప్రతిరోజు ఉదయం 7.30 నుండి 11 గంటలవరకు, మధ్యాహ్నం 2.30 నుండి 5 గంటలవరకు ఉచితంగా ఇంజక్షన్లు యివ్వబడతాయి.

ఈ సంవత్సరం జపాన్‌లో ముండుపెండలు

విపరీతమైన ప్రకృతి ఉత్పాతాలు

టోక్యో, సెప్టెంబరు 11

ఈ సంవత్సరం జపాన్‌లో అనేక దళ్ళాలుగా కనీ వినీ ఎరుగనంతటి ఉధృతంగా ఎండలు కాశాయి. వడదెబ్బవల్ల, యితర ప్రమాదాలవల్ల 2 800 మంది పౌరులు మృతి చెందారు.

ఈ సంవత్సరం జులై, ఆగస్టు మాసాల్లో కూడా ఎండలు విపరీతంగా కాశాయి.

ఈ సంవత్సరం ప్రకృతి ఉత్పాతాలు కూడా దేశంలో విపరీతంగా సంభవించాయి.

జులై 8-9 తేదీలలో వర్షపుజపాన్‌లో కుంభవృష్టి విపరీతంగా 860 మంది మరణించారు

మిజో విద్రోహుల కాల్పులు

శిశువు మృతి నలుగురికి గాయాలు

షిల్లాంగ్, సెప్టెంబరు 11

బర్మా సరిహద్దులలో మిజో కొండలలో మిజోవిద్రోహులు జరిపిన కాల్పులమూలంగా శిశువు మరణించింది. నలుగురు వ్యక్తులు గాయపడ్డారు.

గత శుక్రవారం అర్ధరాత్రి దాటాక నట్టనడి జరిగిన ప్రాంతంలోని ఇండ్లపై విద్రోహులు కాల్పులు జరిపారు.

స్థానిక ప్రాథమిక పాఠశాల భవనాన్ని కూడా విద్రోహులు తగులబెట్టారని అధికార ప్రతినిధి నేడు చెప్పారు.

దాంపై పట్టణంలోని నలుదిక్కులనుండి రక్షణదళాల స్థావరంపై విద్రోహులు కాల్పులు జరిపారు. చురోచాంద్‌పూర్ గుంపు స్థానిక ప్రజలపైకాల్పులుజరిపారు.

ఉత్తరాది రాష్ట్రాల్లో వరదల ఉధృతి తగ్గుముఖం

ఆక్సో, సెప్టెంబరు 11

వరదలలో చిక్కుకున్న వివిధ రాష్ట్రాల పరిస్థితి క్రమంగా మెరుగవుతున్నదని చెప్పవచ్చు. ఉత్తరప్రదేశ్ బాల్లియా జిల్లాలో దాదాపు 1000 గ్రామాలు వరదలకు గురయ్యాయి అలహాబాద్ పట్టణంలో ఇంకా వరదనీరు తగ్గలేదు. రాష్ట్రంలో రు 4 లక్షల వరదబాధితులకు తక్షణ సహాయంక్రింద కేటాయించారు. రాజస్థాన్‌లో పరిస్థితి అదుపులోవుంది ఒరిస్సాలో 4 08 లక్షల ఎకరాల పంటభూమి 846 వేలమంది ప్రజలూ వరదలకు గురయ్యారు. బీహారులో పరిస్థితి కొంత మెరుగు. కమ్యూనిస్టుమంత్రి ఇంద్రదీప్‌సిన్హా వరదప్రాంతాలలో పర్యటించి వచ్చారు 10½ లక్షల వడవలను కొనటానికిగాని-అద్దెకుగాని ఖర్చు పెట్టారు.

ఉత్తర ప్రదేశ్‌లో వరదలలో చిక్కుకున్న మీర్జాపూర్, హమీర్‌పూర్, బాల్లియా జిల్లాలలోని ప్రజలకు విమానంనుండి ఆహార పదార్థాలను జారవిడుస్తున్నారు. షికోహాబాద్ పట్టణాన్ని వరదలు చుట్టుముట్టగా రైల్వేస్టేషన్ కార్యక్రమాలు తమరాకపోకల్ని సైతం నడవలేక సాగిస్తున్నారు. బాల్లియా జిల్లాలో 90 వేల ఎకరాలలో పంట నాశనమయింది. ఘజియాబాద్‌లో నుండి వచ్చిన వార్తల ప్రకారం అన్ని నదులూ వరదలతోనే ఉన్నాయి. వరదలవల్ల 790 గ్రామాలు, 125 వేల ఎకరాలలోని పంట, 225 వేల మంది ప్రజలూ నష్టపడ్డారు. 3 గ్రుడ్ల మరణించారు. ఈ జిల్లాలో గంగానది వరదల వల్ల మొత్తం వెయ్యిగ్రామాలు నష్టపడ్డాయి.

అలహాబాద్ పట్టణంలో నైవేద్యాలు వరద నీటిని సంపులద్వారా తోడివేస్తున్నారు. గత రాత్రి తీవ్రమైన వర్షంకురిసింది. యమున వరదలవల్ల పట్టణంలో పాలాభగం 5 అడుగులతో నీటితో మునిగివుంది. నైవేద్యాలు రెండు రక్షక కేంద్రాలను నిర్మించి. సివిల్ అధికారులతోపాటు రక్షణ కార్యక్రమాలలో తోడ్పడుతున్నారు. గంగా, యమునల నీటి మట్టాలు తగ్గినా ఇంకా ప్రమాద స్థాయిని మించే వున్నాయి

రాష్ట్ర రెవిన్యూ మంత్రి వరద ప్రాంతాలలో పర్యటించి వచ్చి, ఆ ప్రాంతాలలో ముఖ్యమైన ప్రమాదం వరద నీరు నిలిచి పోవటం వల్లనని, రాష్ట్రప్రభుత్వం 4 లక్షల రూపాయలను ఆయా జిల్లాలలోని వరదబాధితులకు తక్షణ సహాయంగా పంచుతుందని తెలియజేశారు

వరదలవల్ల అలహాబాద్‌లో ఇళ్లు కోల్పోయిన పండుమంది స్త్రీ, పురుషులు తమకు సహాయం చేయవలసిందిగా మున్సిపల్ కమిషనర్ కార్యాలయం ముందు ఒక బ్యానర్‌ను జరిపారు.

రాజస్థాన్ వరదల పరిస్థితి

వరదలను తీవ్రంగా గురియైన కామా పట్టణ పరిస్థితి మెరుగవుతున్నదనీ, రాష్ట్రంలో పరిస్థితి అధీనంలో వుందనీ ముఖ్యమంత్రి సుఖాడియా ప్రకటించారు.

ప్రమాద స్థాయికి కొద్దిగా మాత్రమే తక్కువగా వున్న మోతీ సరస్సు నీటివల్ల భరత్‌పూర్ పట్టణానికి ఇంకా ప్రమాదం కొలగి పోలేదు, అధికారులు ప్రమాదంజరగకుండా తగిన జాగ్రత్తలు తీసుకుంటున్నారు.

ఒరిస్సా వరదల పరిస్థితి

ఒరిస్సాలోని బాలాసోర్, మయూర్‌భంజ్, కటక్, పురీజిల్లాలలో దాదాపు 4.08 లక్షల ఎకరాల పంటభూమి వరదలకు గురయ్యిందని భువనేశ్వర్‌కు చేరిన వార్తలు తెలుపుతున్నాయి. కటక్ జిల్లామినహా మిగతా జిల్లాలలో 846 వేలమంది ప్రజలు వరదలకు గురయ్యారు.

బీహార్ వరదల పరిస్థితి

ఇంద్రదీప్‌సిన్హా ప్రకటన

పాట్నా, పాట్నా, కటక్, సూంఘీర్ జిల్లాలలోని పంట అంతా వాదాపు నాశనమయిందని వరద ప్రాంతాలలో పర్యటించి వచ్చిన బీహార్ రెవిన్యూమంత్రి ఇంద్రదీప్ సిన్హా (భారత కమ్యూనిస్టు పార్టీ) తెలియజేశారు. వరదప్రాంతాలలో సకల విధాలైన సహాయ కార్యక్రమాలు జరుగుతున్నాయనీ, పాడయ్యేస్థాయిని సైతం వరదలను నమర్థవంతమనీ ఆయన తెలియజేశారు. నాట్నాలో గంగ వరద నీటి ప్రవాహం ఇంకా ప్రమాద స్థాయిలో నే మించే వుంది. బక్సర్‌లో గంగ నీటి మట్టం ఇంకా పెరుగుతున్నది. ఇంతవరకు వరదలను కొంటూనికి రు. 6½ లక్షలు, అద్దెలకుగాను రు. 4 లక్షలు ఖర్చు పెట్టామని ఆయన తెలియజేశారు "బీహార్ ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు" అని ఆయన అన్నారు. బక్సర్ పట్టణంలో ఇంకా వరదనీరు వుంది. జాతీయ రహదారి 31 కి దక్షిణ భాగాలన్నీ దాదాపు గంగనీటిలో 'మునిగిపోయాయి' అయిన అన్నారు.

సాహిత్యగోష్ఠి

విజయవాడ, సెప్టెంబరు 10

సెప్టెంబరు 9 వ తేదీ శనివారంసాయంత్రం విజయవాడలోని విశాలాంధ్ర ప్రచురణాలయంలో జరిగిన సాహిత్యగోష్ఠిలో శ్రీమతి కె మనుంధరాదేవి "నరక", "పంచుగ బహుమతి" అనే కథలను, అమరత్వం, కోకిలా మొదలైన పది గేయాలూ పఠించి వినిపించారు.

గోష్ఠి ఆరంభంలో శ్రీ నిడదవోలు ఉమారాజేశ్వరరావు శ్రీమతి వసుంధరాదేవి పరిచయంచేస్తూ ఆమె "రాధిక, భగ్నప్రేమయాలు, రాగోదయం, బాత్ ఏక్‌రాత్కి, మానాన్న" అన్న నవలలనూ, ఎనుమాదు 15 కథలనూ, 60 వరకు వ్యాసాలను రేడియో నాటికలను వ్రాశారని చెప్పారు.

గోష్ఠి అంతంలో పోలవరపు శ్రీహరిరావు, ఎమ్.వీ.వర, అంజనేయులు ప్రభృతి సాహితీవేత్తలు కథలపైతమ అభిప్రాయాలను వెల్లడించారు.

వచ్చే శనివారం ప్రఖ్యాత కథకులు 'హనిస్' కథలు చదువుతారని ప్రకటింపబడింది.

బోధనా భాషగా ఇంగ్లీషు

వైద్య కళాశాలలో కొనసాగించాలని మెడికల్ కౌన్సిల్ విజ్ఞప్తి

న్యూఢిల్లి, సెప్టెంబరు 11

సంస్థాన భాషలో వైద్య సాహిత్యం పూర్తిగా అభివృద్ధిచెంది, ఇంగ్లీషు భాష స్థానాన్ని స్వీకరించేవరకు అన్ని వైద్యకళాశాలలోను బోధనా భాషగా ఇంగ్లీషునే కొనసాగించాలని నిన్న యిక్కడ జరిగిన యిండియన్ మెడికల్ కౌన్సిల్ వార్షిక సమావేశం తీర్మానించింది. వైద్య విద్యలో బోధనా భాషను మార్చడంవల్ల వ్యతిరేకతను తెలియజేసింది.

దేశ వ్యాప్తంగా అండర్‌గ్రాడ్యుయేట్, పోస్టుగ్రాడ్యుయేట్ వైద్య విద్యలో ఒకే విధమైన ప్రమాణాలను నెలకొల్పడానికి ఇంగ్లీషును ఆక్షేపించవలసిన అవసరంఉందనీ, బోధనలోను, రోగినట్ల తీసుకోవలసిన జాగ్రత్తల విషయంలోను, పరిశోధనలలోను ప్రపంచ సాహిత్యాన్ని పూర్తిగా వినియోగించుకోవాలని తెలియజేసింది.

కనుపించుటలేదు

అమ్మాయి పేరు ముగ్ధ వయస్సు 6 సం. చామనచాయ. కోల ముఖం. కనకాంబరం రంగు గౌను తొడుగుకొని వుంది, అమ్మాయి పేరు ఆదినారాయణ. వయస్సు 6 సం. నరసాపురంగల వంటిమీద బట్టలులేక ఇద్దరు కూడా తమ పేరు తల్లితండ్రుల పేరు చెప్పగలరు. 10-9-67 న ఉదయం 8 గంటల నుంచి కనిపించుటలేదు. జాడ తెలిసినవారు అప్పగించ ప్రార్థన.

బాలెన భద్రయ్య.

సన్యాసిరావు పేడవద్ద

సూర్యారావు పేట విజయవాడ-3

అమ్మకము

34 టన్నుల కెపాసిటీ గలిగి 1946 మోడల్ 28 H. P. 6 సిలెండర్లు, పెట్రోల్ యింజను ఒరిజనల్‌బాడీ కాబిన్‌తో ట్యాబిన్‌తోసహా ప్లాట్ బరన్ ఫిటింగ్‌తో. రన్నింగ్ కండిషన్‌లో G M.C. లారీ అమ్మకమును 30-9-1967 వ తేదీ సాయంత్రం 5 గంటల వరకు సీలువేసిన కెండర్లు కోరబడుచున్నవి. అన్ని పనిచేయు దినములలోను (ఆదివారం తప్ప) ఉదయం 9 గంటల నుండి సాయంత్రము 5 గంటల వరకు కొత్తగూడెం కాలరీస్‌లోని మా గారేజిలో, బండిని పరిశీలించుకోవచ్చును.

గౌరవ కార్యదర్శి

కొత్తగూడెం కాలరీస్ కన్‌స్యూమర్స్ కో-ఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్

కొత్తగూడెం కాలరీస్ - పోస్టు

భద్రాచలం రోడ్, రైల్వే స్టేషన్,

ఆంధ్రప్రదేశ్

టెండరు నోటీసు

కృష్ణాజిల్లా ముదినేపల్లి పంచాయతీకి చెందిన ఈ దిగువ సుదహరించిన పనులు చేయుటకుగాను సీలువేసిన కెండర్లు సరదు పంచాయతీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసరుగారిచేగాని లేక వారి అనుమతి పొందినవారిచేగాని 25-9-67 వ తేదీ సాయంత్రం 3 గంటలవరకు తీసుకొనబడి అదేరోజు సాయంత్రం 4 గంటలకు హాజరైన కెండరుదార్ల సమక్షమున తెరువబడును. మిగతా వివరములు ఆఫీసు పనిచేయు వేళలయందు తెలుసుకొనవచ్చును.

వ. నెం.	పని వివరము	ఎస్టిమేటు మొత్తం	చెల్లింపవలసిన డిపాజిట్టు
1.	పంచాయతీ భవనము నిర్మించుట	రు. 19800/-	రు. 990/-
2.	పంచాయతీ యేరియాలోని 5 కోళ్లకు కప్పీపు వేయుట	రు. 8500/-	రు. 425/-
3.	అప్పరము అప్రోచ్‌రోడ్డు రిపేర్సు చేయుట	రు. 3900/-	రు. 195/-
4.	పంచాయతీ యేరియాలోని రెండునూతులకు స్లాబ్ ఫారము కట్టుట	రు. 1525/-	రు. 75/-

(సం) వి. హెచ్. కోటేశ్వరరావు, బి. ఏ.

ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు.

టెండరు నోటీసు

విజయవాడ తాలూకా, ఇబ్రహీంపట్నం గ్రామ పంచాయతీలో ఈ క్రింది షెడ్యూలులో ఉదహరించిన పనులు చేయుటకున్నూ, మరియు 1967 - '68 సంవత్సరమునకు కావలసిన స్టేషనరీ, మరియు వర్క్సిలర్ సప్లయి చేయుట, ప్రింటింగ్ వగైరా పనులకు గాను సీలువేయబడిన కెండర్లు పరదు పంచాయితి కార్యనిర్వహణాధికారి వారిచే గాని, లేక వారివల్ల అధికారము పొందినవారిచే గాని 25—9—1967 వ తేదీ సాయంత్రం 3.00 గంటలవరకూ తీసుకుని, అదేరోజు సాయంత్రం 3.30 గంటలకు హాజరైన కెండరుదార్ల సమక్షమున తెరువబడును. మిగతా వివ